


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 3 జూలై 2025 పేజీలు 13


## నగరంలో దోమల నివారణకు
# ప్రత్యేక చర్యలు
### నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : నగరంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. బుధవారం ఉదయం మేయర్ జోనల్, సర్కిల్ స్థాయి అధికారులతో కలిసి బంజారాహిల్స్ డివిజన్ బంజారా లేక్ లో ఉన్న గుర్రపు డెక్క తో పాటు ఇతర వ్యర్థాలను తొలగించే ప్రక్రియను పరిశీలించారు. ఏ.ఎల్.ఓ కార్యక్రమంలో భాగంగా ఎఫ్ టి సి మిషన్ తో పాటు డ్రోన్ తో దోమల నివారణకు చేపట్టే పిచికారి ని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... వర్షాకాలంలో నగర వాసులకు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా ఇతరాత్ర అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు కీటక నాశిని నివారణకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలతో పాటు ఏ.ఎల్.ఓ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వర్షాకాల ముందస్తు శానిటేషన్ డ్రైవ్, దోమల నివారణకు ఫాగింగ్ చర్యలు వార్డు వారీగా తీసుకొని ఒక్కొక్క వార్డు లో 4 దఫాలుగా ఫాగింగ్, శానిటేషన్ డ్రైవ్ ను ముమ్మరంగా చేపట్టినట్లు వివరించారు. డెంగ్యూ ప్రబలిన ఇంటితో పాటు చుట్టూ ఉన్న గృహాలకు డెంగ్యూ వ్యాధికి గురికాకుండా మిగతా 2లో

## పాశమైలారం సిగాచి పరిశ్రమ క్షతగాత్రులను పరామర్శ
### పరామర్శించిన నాక్షి నటరాజన్, మంత్రి దామోదర రాజనర్సింహ, పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పాశ మైలారం లోని సిగాచి పరిశ్రమలో తీవ్రంగా గాయ పడి చికిత్స పొందుతున్న క్షత గాత్రులను, వారి కుటు ంబ సభ్యులను బుధవారం ప్రణమ్ ఆస్పత్రిలో ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరా జన్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజన ర్సింహ, పిసిసి అధ్య క్షులు మహేష్ కుమార్ గౌడ్, పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పరామర్శించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లా డు తూ బాధితుల బంధువుల స మాచారాన్ని మిగతా 2లో

## ఎస్‌టిపి ప్లాంట్ నిర్మాణ పూర్తి అయితే
# మురుగునీటి సమస్య పరిష్కారం
### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఎస్టిపి ప్లాంట్ల నిర్మాణం పూర్తయితే నియోజకవర్గంలోని మరుగునీటి సమస్యకు పరిష్కారమయి దోమల బెడద కూడా తగ్గుతుందని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలాజీ నగర్ డివిజన్ లో నూతనంగా నిర్మిస్తున్న ఎస్టిపి ప్లాంట్ పనులను పర్యవేక్షించారు.. అలాగే అంబేద్కర్ నగర్ కాలనీలో డ్రైనేజ్ సమస్యపై కోర్టు అసోసియేషన్ సభ్యులతో చర్చించి సమస్య పరిష్కరించే దిశగా సూచించారు .. ఈ నేపథ్యంలో అధికారులు ఎస్ టి పి ప్లాంట్ వద్ద సబ్ స్టేషన్ కొరకు స్థల అనుమతుల కోసం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరగా పరిశీలించి కచ్చితంగా అందిస్తామని తెలిపారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే పరమావధిగా ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో ఎస్టిపి ప్లాంట్ల నిర్మాణం చేపట్టామని అన్నారు.. ఇందులో భాగంగానే అవి పూర్తయ్యే దశకు చేరుకున్నాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు.. డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఒక్కరు ఆందోళన చెందవద్దు

- మీ నివాసాల భద్రతకు నాది హామీ
- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ బైరామల్ గూడ చెరువు ప్రక్కన నివాసం ఉంటున్న పలువురు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 30 నుంచి 40 సంవత్సరాలుగా మేము అక్కడ నివాసం ఉంటున్న నేపథ్యంలో మా యొక్క నివాసాలు తీసివేయలని అధికారులు తెలిసిన నేపథ్యంలో మేము మీ దగ్గరకు రావడం జరిగిందని అని తెలిపారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మీ నివాసాల ముందు ఇంతకుముందే బాక్స్ డ్రైన్స్ కట్టడం జరిగింది అని,ఎవరు ఎలాంటి ఆందోళనకు గురికోవొద్దు అని,నిర్భయంగా ఉండండి అని హామీ ఇచ్చారు.ఏ ఒక్క నివాసాలు తొలగించకుండా అధికారులతో మాట్లాడి ఎవరికి నష్టం రాకుండా చూసుకునే బాధ్యత తనదని సుధీర్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు. దానికి బస్తివాసులు సంతోషం వ్యక్తం చేశారు.

# జన సమీకరణ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సిటి ప్యాలస్, హెచ్ ఏ ఎల్ కాలనీ, గాజులరామారంలో బుధవారం జన సమీకరణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, శశికళ యాదవ రెడ్డి, గజ్జెల కాంతం, మిథున్ రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్, గ్రంధాలయ చైర్మన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ జులై 4న లాల్ బహదూర్ స్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళన సభను విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ సంఘం నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యుఐ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో డివైడర్ ఢీకొని వ్యక్తి మృతి

చందానగర్,మేజర్ న్యూస్ : డివైడర్ ఢీకొని తీవ్రగాయాల పాలైన ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. శేరిలింగంపల్లిలోని కొండాపూర్ కేఎంఆర్ ఎస్టేట్స్‌లో నివాసం ఉంటున్న యెల్లంపల్లి నవీన్ (30) స్థానికంగా కార్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. జూలై 2వ తేదీన ఉదయం 9 గంటల సమయంలో అతను లింగంపల్లి నుంచి గచ్చిబౌలి వైపు పని నిమిత్తం తన ద్విచక్ర వాహనం (%ు+35రూ%3370)పై వెళ్తున్నాడు. కాగా మార్గమధ్యలో డోయెన్స్ కాలనీ వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి దురదృష్టవశాత్తూ డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో తీవ్రగాయాల పాలైన నవీన్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నవీన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# పాశమైలారం సిగాచి పరిశ్రమ క్షతగాత్రులను పరామర్శ





**మొదటి పేజీ తరువాయి :**మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలుసుకొని బాధితుల బంధువులకు భరోసాను కల్పించారు. ప్రనామ్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ గౌరవ్ ను అడిగి క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. అర్చన హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్యాన్ని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డాక్టర్ రవీందర్ నాయక్ మానిటరింగ్ చేస్తున్నారు. అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున పూర్తి న్యాయం చేస్తామని వెల్లడించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 21 మందిలో ఇప్పటి వరకు హేమసుందర్, లగ్నజిత్, శశిభూషన్ ముగ్గురు మృతి చెందగా.. సమీర్, తారక్ ల ఆరోగ్య పరిస్థితి సీరియస్ గా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రతీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించామని, చికిత్సకు ఎంత ఖర్చయినా ప్రభుత్వమే భరిస్తుందని ఆయన తెలిపారు. ఫ్యాక్టరీ స్థలంలో కూడా ప్రత్యేకంగా ఇంఛార్జీలను నియమించి, ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకుంటున్నామని తెలిపారు .ప్రమాదానికి సంబంధించి ఇప్పటికే విచారణ జరుగుతోందని ఎమ్మెల్యే గాంధీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్ , రాగం నాగేందర్ యాదవ్ , జగదీశ్వర్ గౌడ్ ,ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలు ఉన్నారు.

# దారుణం
## కన్న తండ్రిని కడతేర్చిన కొడుకు



మాదాపూర్,మేజర్ న్యూస్ : గచ్చిబౌలిలో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. తండ్రి మందలించాడని మనస్తాపానికి గురైన ఓ కొడుకు తండ్రిని హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. వివరాల ప్రకారం.. హన్మంత్ నాయక్ (38) తన కుటుంబంతో కలిసి గచ్చిబౌలిలోని ఎన్టీఆర్ నగర్‌లో నివాసం ఉంటున్నాడు. తన కొడుకు రవీందర్ చదువు కోసం సుమారు ఆరు లక్షల రూపాయలు ఇచ్చాడు. అయితే ఆ మొత్తాన్ని చదువుల మీద కాకుండా, బెట్టింగ్ యాప్స్‌లో పెట్టుబడి పెట్టి పోగొట్టేశాడు రవీందర్. ఈ విషయం తెలుసుకున్న తండ్రి తీవ్రంగా మందలించాడు.దీంతో కోపంతో ఊగిపోయిన రవీందర్.. తన తండ్రిని హత్య చేసి, అది ఆత్మహత్యగా మలచే ప్రయత్నం చేశాడు. తర్వాత మృతదేహాన్ని స్వస్థలమైన వనపర్తి తీసుకెళ్లి, అక్కడ కర్మకాండలు పూర్తి చేయాలని చూస్తుండగా, ఈ వ్యవహారంపై బంధువులకు అనుమానం వచ్చింది. అందిన సమాచారం మేరకు పోలీసులు విచారణ జరిపారు. అప్పటివరకు తండ్రిని తానే హత్య చేశానని ఒప్పుకోలేదు రవీందర్.కానీ దర్యాప్తు లోతుగా జరపడంతో చివరకు ఒప్పుకుని, తానే తండ్రిని చంపినట్టు అంగీకరించాడు. వెంటనే అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. చదువు కోసం ఇచ్చిన డబ్బులు లోటస్, బ్లూజోన్, స్పోర్ట్స్ బెట్టింగ్ యాప్స్ వంటివాటిపై పెట్టి పోగొట్టడంతో చివరకు ఓ తండ్రి ప్రాణాలు కోల్పోయాడు. ఈ సంఘటన పై స్థానికులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

# నగరంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

**మొదటి పేజీ తరువాయి :**పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నగరవాసులు కూడా తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిలువలు ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి, డిప్యూటీ కమీషనర్ సమ్మయ్య, ఎంటమాలజీ ఈఈ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్‌ను కలిసిన రవీందర్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ను విజయవాడ లోని వైసీపీ కార్యాలయంలో భారాస సీనియర్ లీడర్, శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ కలిశారు. రవీందర్ యాదవ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను వైఎస్ జగన్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పేదల కోసం రవీందర్ యాదవ్ చేస్తున్న కృషిని జగన్ కొనియాడారు. తెలంగాణ సోషియో కల్చరల్ అకాడమీ ఛైర్మన్ గా రవీందర్ యాదవ్ పేదలు, అనాథలు, స్కూల్ విద్యార్థులకు తన వంతు సాయం చేయడమే కాకుండా విపత్తుల సమయంలో స్పందిస్తున్న తీరుపై వైఎస్ జగన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జగన్ రవీందర్ యాదవ్ తో మంచి భవిష్యత్ ఉందని, అన్నారు. రాష్ట్రం కోసం ఉద్యమ పార్టీ అధికారంలో ఉన్నా.. లేకున్నా నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కేసీఆర్ పాలనలో నిజమైన అభివృద్ధి జరిగిందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దిన ఘనత భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దేనని పేర్కొన్నారు.

# గంజాయిని తరలిస్తున్న ఓ నిందితుడి అరెస్టు-7.5 కిలోల గంజాయి స్వాధీనం







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రహస్యంగా గంజాయిని తరలిస్తున్న ఓ నిందితుడిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకుని,అతనివద్దనుంచి 7.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి...బాలాపూర్‌లోని ఏర్రకుంట్లకు చెందిన మహ్మద్ అమేర్ (27).వృత్తిరీత్యా కార్ డ్రైవర్‌గా గత ఐదు ఏళ్లుగా పనిచేస్తున్నాడు.డ్రైవర్ వృత్తివల్ల ఏమాత్రం లాభం రాకపోవడం,విలాసాలకు బానిస కావడంవల్ల,అధికంగా డబ్బులు సంపాదించేందుకు ఆమేర్ ఏకంగా గంజాయిని అమ్మేందుకు నిర్ణయించుకున్నారు. ఇతను మంగళ్‌హాట్‌నుంచి గంజాయిని కొనుగోలుచేసి, తనకు తెలిసిన వారికి అధిక ధరకు గంజాయిని సరఫరా చేసేవాడని,మంగళవారం హఫీజ్‌బాబానగర్ ప్రాంతంలో మహ్మద్ ఇస్మాయిల్‌వద్దనుంచి 7.5 గంజాయిని కొనుగోలు చేసుకుని,బాలపూర్ లోని తన నివాసానికి వెళ్ళుతున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో, అతన్ని వలపన్ని కంచన్‌బాగ్ పోలీసుల సహకారంతో నిందితుడిని పట్టుకుని,అతనివద్దనున్న ఏడుర్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, విచారణ నిమిత్తం నిందితుడిని కంచన్‌బాగ్ పోలీసులకు అప్పగించినట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో టాస్క్‌ఫోర్స్ సౌత్ వెస్ట్ జోన్ ఇన్‌స్పెక్టర్ జి. సంతోష్‌కుమార్,కంచన్‌బాగ్ ఇన్‌స్పెక్టర్ వై. కమల్ కుమార్,ఎస్.ఐ.లు జి. విజయానంద్,కె. రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశ్రమం నుంచి బయటకు వెళ్లిన మహిళ అదృశ్యం



మియాపూర్,మేజర్ న్యూస్ : మతి స్థిమితం లేని ఓ మహిళ ఆశ్రమం నుంచి బయటకు వెళ్లి అదృశ్యం అయిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియం సమీపంలో ఉన్న దయా రీహాబిలిటేషన్ ట్రస్ట్‌కు చెందిన ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న మేరుగు శ్రీవిద్య (30) అనే మహిళకు మతిస్థిమితం సరిగ్గా లేదు. ఈ క్రమంలోనే ఆమె జూలై 1వ తేదీన రాత్రి 11.40 గంటల సమయంలో ఆశ్రమం నుంచి బయటకు వెళ్లింది. తిరిగి రాలేదు. దీంతో నిర్వాహకులు చుట్టు పక్కల ఆమె ఆచూకీ కోసం గాలించారు. అయినా ఫలితం లేదు. దీంతో సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ కేఆర్ షాలిని ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఆమె ఎత్తు 5 అడుగులు ఉంటుందని, అదృశ్యం అయిన సమయంలో తెలుపు రంగు స్వెటర్ ధరించి ఉందని, ఆమె తెలుగు, హిందీ భాషలు మాట్లాడుతుందని, ఎవరికైనా ఆచూకీ తెలిస్తే తమను సంప్రదించాలని పోలీసులు సూచించారు.

## శాకంబరి దేవిగా దర్శనమీయనున్న భ్రమరాంబ దేవి అమ్మవారు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : 04-07-2025 రోజు ఆషాడమాస రెండో శుక్రవారాన్ని పురస్కరించుకొని ఆలయంలో భ్రమరాంబ దేవి అమ్మవారిని శాఖంబారి దేవి అమ్మవారిగా అలంకరించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం 8:00 గంటలకు అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కుంకుమార్చన సేవలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. అదేవిధంగా అమ్మవారి అలంకరణకై ఎవరైనా కూరగాయలు ఇచ్చే వాళ్ళు ఉంటే ముందు రోజు గురువారం మధ్యాహ్నం వరకు ఆలయంలో సమర్పించగలరని తెలిపారు. అదేవిధంగా శుక్రవారం రోజు అమ్మవారికి అలంకరించినటువంటి కూరగాయలతోనే ప్రసాదం రూపకంగా శనివారం రోజు ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులందరూ కూడా ఆలయానికి వచ్చి అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆకాంక్షించారు..

# న్యూ వెంకటేశ్వర నగర్ కాలనీలో...మాంసం వ్యర్థాలు డంపింగ్ పై చర్యలు తీసుకోవాలి

## బుద్ధి నర్సింగ్ రావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని న్యూ వెంకటేశ్వర నగర్ కాలనీలో ఇతర ప్రాంతాల నుంచి తెచ్చి పడేస్తున్న మాంసం వ్యర్థాలు డంపింగ్ చేయకుండా పకడ్బం దీగా చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులను ఆదేశిం చాలని ఆ కాలనీ అధ్యక్షుడు బుద్ధి నర్సింగ్ రావు కోరారు. బుధ వారం ఆయన, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుద్ధి నర్సింగ్ రావు మాట్లాడుతూ...గత కొన్ని నెలలుగా వినాయక్ నగర్ తది తర ప్రాంతాల నుంచి మాంసం దుకాణదారులు వ్యర్థ పదార్థా లు పలు సంచులలో తీసుకుని వచ్చి న్యూ వెంకటేశ్వర నగర్, భరత్ నగర్ చౌరస్తాలలో ఇళ మధ్యన పారబోసి వెళు తున్నార ని వాపోయారు. దీంతో తమ కాలనీలో అపరిశుభ్రత నెలకొన దంతో పాటుగా భరించలేని దుర్వాసన వస్తుందని, దోమల బెడ ద పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా డంపింగ్ ఏరియా లో 'మెష్' ఏర్పాటు చేయడంతో పాటు పరిసరాల పరిశుభ్రతకు సత్వర చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించాలని న్యూ వెంకటేశ్వర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బుద్ధి నర్సింగ్ రావు, ఎమ్మెల్యేను కోరారు. దీనికి ఎమ్మెల్యే రాజ శేఖర్ రెడ్డి సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు భాగ్యానంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# 4న జరిగే కాంగ్రెస్ గ్రామాధ్యక్షుల సమ్మేళనానికి తరలి రండి

## ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్: జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఐ.ఎన్.టి.యు.సి లో సేవలందిస్తూ గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు, పీసీసీ నాయకులుగా ఉన్న వారందరు భారీ ఎత్తున హాజరుకావాలని అయన కోరారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, టిపిసిసి తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తదితరులు ఈ సమ్మేళనంలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా వంటి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను మల్లికార్జున ఖర్గే ప్రస్తావించి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారని అయన తెలిపారు. కాంగ్రెస్ నాయకులుగా ఉన్న ఐ.ఎన్.టి.యు.సి శ్రేణులు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు గ్రామగ్రామాన నిర్వహించి విజయవంతం చేసినందుకు వారిని అభినందించారు. పెద్ద సంఖ్యలో ఈ సమ్మేళనంలో పాల్గొని మల్లికార్జున ఖర్గే సందేశంతోపాటు అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రజా పాలనను ప్రజలకు చేరవేయాలని గుంజ శ్రీనివాస్ పేర్కొన్నారు.



# నిరుపేదకు నిత్యావసర సరుకుల పంపిణీ





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పిట్టల నాగరాజు బుధవారం స్థానికంగా ఉండే ఓ నిరుపేదకు రెండు నెలల పాటు సరిపోయే నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. వివరాలిలా ఉన్నాయి. వినాయక్ నగర్ కు చెందిన మోహన్ అనే నిరుపేదకు కాళ్ళు విరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అతని ధీనస్థితిని గుర్తిం చిన కాంగ్రెస్ నేత పిట్టల నాగరాజు, బాధితుడి నివాసానికి వెళ్లి వారి కుటుంబానికి తన స్వంతంగా రూ 15,000ల ఖర్చుతో రెండు నెలలకు సరిపోయే నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఎన్ఆర్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# సీతామహాలక్ష్మి పుట్టినరోజు వేడుక



సిటీ సెంట్రల్ లైబ్రరీ చిక్కడపల్లి లైబ్రేరియన్ సీతామహాలక్ష్మి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.లైబ్రరీ ఉద్యోగులు సుబ్బలక్ష్మి చంద్రకళ ప్రతిభా రెడ్డి వేద కళ తదితరులు పాల్గొన్నారు.: **ముషీరాబాద్: మేజర్ న్యూస్**

## గోదావరి-బనకచర్లపై ప్రజా భవన్‌లో ఏర్పాటు చేసిన పవన్ పాయింట్ ప్రజంటేషన్‌లో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోదావరి-బనకచర్ల పై డా. జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో మంగళవారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమం రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఏమ్మెల్సీ అమేర్ అలీఖాన్,వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ,మైనార్టి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబెతుల్లా కొత్వాల్,టి.పి.సి.సి. ఉపాధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ విభాగం రాష్ట్ర కన్వీనర్ ఆఫ్సర్ యూసుఫ్ జాహీ తదితర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేతలు పాల్గొన్నారు. అనంతరం వారందరుకల్సి ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డినికల్సి గోదావరి-బనకచర్ల పై తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై పోరాడేందుకు తాముసైతం సిద్ధంగా ఉన్నామని వారు తమ మద్ధతును ప్రకటించారు.

# పోస్టర్ ఆవిష్కరణ




నిరుద్యోగ విద్యార్థి మహా సభ ఈనెల 5న సూర్యా పేట లో నిరుద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీ లో సభ పోస్టర్ ను ఆవిష్కరించారు.జనార్ధన్ అస్మా ఇంద్ర రాము వెంకటేష్ క్రిష్ణా నాగేష్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.: **ముషీరాబాద్: మేజర్ న్యూస్**

# హైదరాబాద్‌లోకి గుడ్‌వర్క్స్ ఎక్తా గ్రూప్‌తో భాగస్వామ్యం



ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : ప్రీమియం మేనేజ్డ్ ఆఫీసులు, కోవర్కింగ్ స్పేసుల ప్రొవైడర్‌గా గుర్తింపు పొందిన గుడ్‌వర్క్స్ కోవర్క్, హైదరాబాద్ మార్కెట్‌లోకి అధికారికంగా అడుగుపెట్టింది. ఈ ప్రయాణంలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ అభివృద్ధికర్త ఎక్తా గ్రూప్ భాగస్వామిగా చేరింది. హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాల్లో 1.5 లక్షల చదరపు అడుగుల "గ్రేడ్-ఏ కార్యాలయ స్థలాలు అభివృద్ధి కానున్నాయి. గ్లోబల్ జీసీసీలు, స్టార్టప్‌లు, స్కేల్-అప్ సంస్థల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ కేంద్రాలను పూర్తిగా మేనేజ్డ్, అనుకూలంగా తీర్చిదిద్దనున్నారు. ఈ సందర్భంగా గుడ్‌వర్క్స్ సంసోవీ జీసీసీ అనే ప్రత్యేక ప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించనుంది. ఇది విదేశీ సంస్థలకు భారత్‌లో కార్యాలయాలు ఏర్పాటు చేసుకునే మార్గంలో మార్గదర్శకంగా నిలవనుంది. ఈ కార్యక్రమంపై గుడ్‌వర్క్స్ సీఈఓ విశ్వాస్ ముదగల్ మాట్లాడుతూ "హైదరాబాద్ జీసీసీ కేంద్రంగా ఎదుగుతోంది. ఎక్తా గ్రూప్‌తో కలిసి మేము భారత మార్కెట్లోకి నూతన ప్రస్థానాన్ని ప్రారంభిస్తున్నాం. కార్యాలయాలతో పాటు సంపూర్ణ సేవలతో సంస్థలకు మద్దతిస్తాం" అని తెలిపారు. ఎక్తా గ్రూప్ చైర్మన్ శ్రీనివాస ముసాని మాట్లాడుతూ "హైదరాబాద్‌తో పాటు విశాఖపట్నం, విజయవాడలపై కూడా దృష్టి పెట్టి విస్తరణకు ముందడుగు వేస్తున్నాం" అని చెప్పారు. ప్రస్తుతం గుడ్‌వర్క్స్ దేశవ్యాప్తంగా 8 లక్షల చదరపు అడుగుల కార్యాలయాలను నిర్వహిస్తోంది. హైదరాబాద్ కేంద్రాల ప్రారంభంతో ఈ సంఖ్య 10 లక్షలకు చేరనుంది. హైటెక్ సిటీలో తొలి కేంద్రం ఈ సంవత్సరం మూడో త్రైమాసికంలో, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కేంద్రం ఏడాది చివర్లో ప్రారంభం కానుంది.

# అభివృద్ధిపనులు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ముషీరాబాద్ నియోజకవర్గం అడిక్‌మెట్ డివిజన్‌లో రోడ్డుపనులు,మరమ్మతులను ఎమ్మెల్యే ముఠాగోపాల్ పరిశీలించారు. పనులు వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆధేశించారు. సురేందర్,శ్యాంసుందర్,సత్యనారాయణ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఎల్లవేళలా అండగా ఉంటాం

కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 02): ఆపద సమయాల్లో నిరుపేదలకు ఎల్లవేళలా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. కేశంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన గుండు కేశవులు కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే 2 లక్షల 50 వేల ఎల్‌ఓసీ చెక్కును అందజేశారు. గ్రామానికి చెందిన కేశవులు గత కొంతకాలంగా షుగర్ వ్యాధితో భాధపడుతున్నాడు. ఇటీవల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతినడంతో ఆర్థిక పరిస్థితి బాగాలేక మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లూరి జగదీశ్వర్ సహాయంతో ఎమ్మెల్యే సహాయం కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయనిధి నుంచి 2 లక్షల 50 వేలు ఎల్‌ఓసీ మంజూరు చేయించి చెక్కును కుటుంబసభ్యులకు అందజేశారు. చెక్కు అందుకున్న లబ్దిదారు కుటుంబసభ్యులు, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్‌లు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT : AT HAYATHNAGAR
O.S. No. 460 of 2025
Between:
Smt. G. Laxmi and others ...Plaintiffs
All concerned ..Defendants
To,
All Concerned
Please take notice that, the Plaintiffs have filed the above SUIT for declaration to declare them as legal heirs of late G. Narsing Rao @ Gude Narsing Rao S/o. G. Mallayya who died on 22-05-2022 in respect of suit schedule property and the same has been posted on 28-07-2025. If any person(s) having any objection or claims, they may appear on 28-07-2025 at 10:30 AM before the Hon'ble Court, either in person or through advocate, otherwise the matter will be decided basing the documents available on record.
SCHEDULE PROPERTY
All that the the Semi-Finished independent house on Plot No. 6, admeasuring 262 Sq.Yds or its equivalent to 219.05 Sq.Mtrs, having built-up area of 1914 Sft., in Survey No. 105/A, 105/AA AND 106/A, Situated at Torrur Revenue Village and Grampanchayat, Hayathnagar Mandal (presently Abdullapurmet Mandal) Ranga Reddy District and bounded by : North Plot No. 7 South Neighbor's Plots East Plot No. 15 West 30'-0" wide Road
\\ By order of the court \\
M/s. K. Surender Reddy Advocates
Plot No. 31, Sushma Sai Nagar,
Vanathalipuram, Hyderabad - 70
Cell : 9948092567

సూర్య
www.suryaa.com
గురువారం
3 జూలై 2025

# కులాంతర వివాహాలు చట్టవిరుద్ధం కాదు

### పౌర సమాజం ప్రోత్సహించాలి

### ఎస్వీకే కార్యదర్శి, ప్రజాశక్తి పూర్వ సంపాదకులు  ఎస్ వినయ కుమార్




హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): కుల మతాంతర వివాహాలు చట్టవిరుద్ధం కాదని, చట్టబద్ధమైనని వివాహం సహజీవన ఒప్పందమని పౌరసమాజం ప్రోత్సహించాలని సుందరయ్య విద్యాలకేంద్రం కార్యదర్శి ప్రజాశక్తి పూర్వ సంపాదకులు ఎస్ వినయ కుమార్ పిలుపునిచ్చారు.ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం షోయబ్ హాల్ లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో శెట్టిపల్లి కావ్య నెమ్మాది ఉదయ్  ల ఆదర్శ వివాహం జరిగింది. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అధ్యక్షతన జరిగిందిలికేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు ఈ ఆదర్శ వివాహాన్ని పూల దండాలు మార్పించి  ప్రమాణ పత్రాలు చదివించి వివాహం జరిపించారు. ఎస్వీకే కార్యదర్శి ఎస్ వినయ కుమార్ మాట్లాడుతూ స్వకుల వివాహాలు సమాజాభివృద్ధికి ఆటంకంగా నిలుస్తాయని మతకులపరమైన ఆచారాల పేరుతో ఆధునిక మానవులను మధ్యయుగాల కాలంలోకి నడిపిస్తున్నారని శాస్త్ర సాంకేతిక రంగం ఆకాశం ఎత్తుకు ఎదుగుతుంటే మతకుల పరమైన విద్వేషాలు మరొకవైపున రెచ్చగొట్టబడుతున్నాయని చెప్పారు , నేటి యువతరం కులం కంటే గుణం గొప్పదై మతం కంటే మానవత్వం గొప్పదై ఆలోచించాలని చెప్పారు భారతదేశం ఆధునికత వైపు అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు వియత్నాం దేశంలో వివాహాలు పైసా ఖర్చు లేకుండా పెళ్లిళ్లు జరుగుతాయని చెప్పారు ఆదర్శ వివాహాలు చేసుకున్న వారు సమాజానికి ఆదర్శంగా ఉండాలని చెప్పారు ఉభయ కుటుంబాల పట్ల  సమాజం పట్ల గౌరవంగా మెదులుకోవాలని చెప్పారు లిఈ కార్యక్రమంలో అవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం డి అబ్బాస్ డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనెగంటి వెంకటేష్ కేవీపీఎస్ నాయకుకులు ఎం మహేందర్ సీఐటీయూ హైదరాబాద్ సౌత్ నాయకులు మీనా నాగేశ్వర్ రావు జంగయ్య అవాజ్ సౌత్ కార్యదర్శి ఎం డి సత్తార్  ఐద్వా నాయకురాలు శశికళ ,కవిత వివిధ ప్రజా సంఘాల నాయకులు ఎం డి జావీద్ కొమ్ము విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆశాల భాగస్వామ్యం

### మల్లాపూర్ యూపీఎచ్‌సిలో సమ్మె నోటీసు అందజేసిన ఆశాలు

కాప్రా, మేజర్ న్యూస్:జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మల్లాపూర్ యూపీఎచ్ సి పరిధిలో పనిచేస్తున్న ఆశా వర్కర్లు పాల్గొనబోతున్నట్లు ప్రకటించారు.ఈ నేపథ్యంలో సమ్మె నోటీసును మల్లాపూర్ మెడికల్ ఆఫీసర్‌కు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు)నాయకురాలు లత మాట్లాడుతూ..  శతాబ్దాలుగా కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం, వాటి స్థానంలో యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకురావడం ఆందోళనకరం అని అన్నారు. ఈ కోడ్‌లు అమలైతే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టమవుతుందని, కార్మికుల ఐక్యత శక్తిని దెబ్బతీయడానికి,  అలాగే ఉద్యోగ భద్రత, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దేశంలోని పరిస్థితులపై సమీక్ష తర్వాత, వివిధ కార్మిక సంఘాలు, స్వతంత్ర సమాఖ్యలు, అసోసియేషన్లు కలిసి జూలై 9వ తేదీన సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. మండల కేంద్రంలో



జరగబోయే నిరసన ప్రదర్శనలో ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. సమ్మె నోటీసు అందజేసిన సందర్భంగా మల్లాపూర్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## మహిళా శక్తి  కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్లలో నల్లగండ్ల మహిళ సమైక్య అధ్యక్షురాలు వీణ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి కుట్టు కేంద్రంను కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, శేరిలింగంపల్లి యు. సి.డి ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగమల్లేశ్వరితో కలిసి పీఏసీ  చైర్మన్,ఎమ్మెల్యే  అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మొట్టమొదటి ఇందిరా మహిళా శక్తి కుట్టు కేంద్రం ను ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చాలా శుభపరిణామం అని అన్నారు. తన వంతు సహాయంగా తన సొంత ఖర్చుతో కుట్టు కేంద్రంకు ఐదు కుట్టుమిషన్లు అందచేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క మహిళ కూడా అందిపుచ్చుకుని, ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మంత్రి ప్రగధ సత్యనారాయణ, ఎండి  ఇబ్రహీం, విష్ణువర్ధన్ రెడ్డి , సురేష్ నాయక్, ప్రభాకర్ రెడ్డి, రాజేందర్, కాజా, లక్ష్మణ్, యు సి డి సిబ్బంది, మహిళా సమైక్య సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

### బి.జె.పి. రాష్ట్ర నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఎన్.రాంచందర్‌రావును కలిసి శుభాకాంక్షలు తెలిపిన బండారి రాధిక-అమృత

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.జె.పి. రాష్ట్ర అధ్యక్షులుగా ఏన్నికైన ఎన్. రాంచందర్‌రావును మంగళవారం బి.జె.పి. జాతీయ కౌన్సిల్ సభ్యురాలు బండారి రాధిక,నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ అమృతలు మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బండారి రాధిక,అమృతలు  మాట్లాడుతూ రాష్ట్రంలో బి.జె.పి.పట్ల రాష్ట్ర  ప్రజలు ఎంతో మొగ్గు చూపుతున్నారని,వచ్చే ఏన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బి.జె.పి. పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆమె జోస్యం పలికారు. భారత ప్రధాని నరేంద్ర మోడి నాయకత్వంలో రాష్ట్రంలో రోజు రోజుకు బి.జె.పి. పార్టీపట్ల యువకులు ఎంతో ఉత్సాహంగా బి.జె.పి. పార్టీలో చేరేందుకు ముందుకువస్తున్నారని ఆమె చెప్పారు.  బి.ఆర్.ఎస్.,కాంగ్రెస్ పార్టీల పాలనపట్ల రాష్ట్ర ప్రజలు బేజారెత్తిపోయారని,అందుకే  ఈసారి రాష్ట్ర ప్రజలు బి.జె.పి. పార్టీపట్ల మొగ్గుచూపుతున్నారని, వచ్చే ఏన్నికల్లో రాష్ట్రంలో బి.జె.పి. పార్టీ  అధికారంలోకి రావడం ఖాయమని వారు జోస్యం పలికారు.



### వారాహి దేవి ఆరాధనతో శక్తీ, విజయం సొంతమవుతాయి

### కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ :  వారాహి దేవి ఆరాధనతో శక్తీ, విజయం సొంతమవుతాయని, వారాహి దేవి నవరాత్రులలో అమ్మవారి అనుగ్రహంతో మనలో భక్తి, ఏకాగ్రతను పెంచి మనసు నిశ్చల స్థితిలో ఉండి మనం చేపట్టే పనులలో ఏ ఆటంకాలు కలగకుండా ఉంటాయని కొలన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నిజాంపేటలో వెలసినటువంటి శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో జూన్ 26వ తేదీ నుంచి పది రోజులు వారాహి నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం 7వ రోజుగా అమ్మవారి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సత్యం స్వామి వారి ఆధ్వర్యంలో  నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి  పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ వృత్తి దేవుడిచ్చిన గొప్పవరం : చలసాని భారతి




నిజాంపేట్ మేజర్ న్యూస్ :  డాక్టర్ వృత్తి దేవుడిచ్చిన గొప్పవరమని, సమాజంలో ఏ రంగానికీ లేని గౌరవం ఒక వైద్య వృత్తికే ఉందని, అందుకే డాక్టర్లు దైవంతో సమానమని, ప్రత్యక్ష దేవుళ్లుగా భావిస్తూ 'వైద్యో నారాయణోహరి' అని పిలుస్తుంటారని ఏడబ్ల్యు డబ్ల్యుఏ వ్యవస్థాపక అధ్యక్షురాలు చలసాని భారతి అన్నారు. మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా ఆదర్శ మహిళా సంక్షేమ సంఘం ఇండో అమెరికన్ డెంటల్ హాస్పిటల్ నుండి డాక్టర్ సృజనను ఏడబ్ల్యు డబ్ల్యుఏ వ్యవస్థాపక అధ్యక్షురాలు చలసాని భారతి సన్మానించారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. కోవిడ్ వ్యాప్తిలో వారు చాలా ముఖ్యమైన, బాధ్యతాయుతమైన పాత్ర పోషించారని, వారి వృత్తిని మనం గౌరవించాలి అన్నరు. ఈ కార్యక్రమంలో భారతి, జనరల్ సెక్రటరీ గూడూరు శ్రీలత, జాయింట్ సెక్రటరీ పద్మకాంతి, ఈసీ సభ్యులు సుజాత, నాగలక్ష్మి, ఫణి తదితరులు పాల్గొన్నారు.

### క్షతగాత్రులను పరామర్శించిన జగదీశ్వర్ గౌడ్



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : పటాన్‌చెరులోని సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో గాయపడి శేరిలింగంపల్లిలోని మదీనాగూడ ప్రణామ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులను టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్, టీపీవైసీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ దుర్గం శ్రీహరి గౌడ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. చందానగర్ డివిజన్ శేఖర్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. యువ కాంగ్రెస్ నేతలు సౌందర్య రాజన్, సాయి కిషోర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాధితులు, వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు.

# మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్‌ల సేవలు షురూ

- యంత్ర పరికరాలతో రంగంలోకి దిగిన బృందాలు
- మొత్తం 4100ల మందితో సేవల్లో హైడ్రా నిమగ్నం
- వర్షాకాలంలో ప్రమాదాలను అధిగమించేందుకు ప్రజా ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక
- జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి





కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : వర్షాకాలం నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోడానికి హైడ్రా పూర్తి స్థాయిలో సన్నద్ధమైంది. 150 మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్‌లను రంగంలోకి దించింది. ఒక్కో షిఫ్టులో నలుగురు చొప్పున మూడు షిఫ్టుల్లో పని చేస్తారు. ఇలా 150 మాన్సూన్ ఎమర్జన్సీ బృందాల్లో మొత్తం 1800ల మంది ఉంటారు. వర్షపు నీరు నిలిచే (368 స్టాటిక్ టీమ్‌లు) చోట రెండు షిఫ్టుల్లో పని చేసేలా 734 మంది సిద్ధమయ్యారు. వీరికి తోడు హైడ్రా డీఆర్ ఎఫ్ బృందాలు 51 వర్షాకాలం పనుల్లో నిమగ్నమయ్యాయి. ఒక్కో టీమ్‌లో 18 మంది ఉంటారు. ఇలా డీఆర్ ఎఫ్ సిబ్బంది 918 మంది సేవ లందిస్తారు. వీరు ఒక్కో షిఫ్టుల్లో ఆరుగురు చొప్పున పని చేస్తారు. వీరికి తోడు ఎమర్జన్సీ బైకు బృందాలు 21 ఉన్నాయి. ఒక్కో బైకుపైన ఇద్దరు చొప్పున మొత్తం 42 మంది పని చేస్తారు. 30 సర్కిళ్లలో పనులను పర్యవేక్షించేందుకు హైడ్రాకు చెందిన మార్షల్స్ 30 మంది ఉంటారు. ట్రాఫిక్ పోలీసులతో కలసి పని చేసేందుకు రెండు షిఫ్టుల్లో కలిపి 200ల మందితో 20 బృందాలు, చెట్టుకొమ్మలు, చెత్తను ఎత్తుకెళ్లేందుకు వీలుగా.. ఒక్కో షిఫ్టులో ముగ్గురు చొప్పున ఉండేలా 240 మంది అందుబాటులో ఉంటారు. ఇలా అధికారులతో కలిపి వర్షాకాలం ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసేందుకు మొత్తం 4100 మంది సేవలందిస్తారు. కంట్రోల్ రూమ్ నెంబర్ ... 90001 13667 ను సంప్రదించి తక్షణ సాయం పొందవచ్చు.

# జలమండలి ఉద్యోగుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి కృషి అభినందనీయం

**- ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, హెచ్ఎండబ్ల్యూడబ్ల్యూ ఎస్.బి కాంగారు యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మెట్రో వాటర్ వర్క్స్ %డ% సేవరజ్ బోర్డు లో ఐ.ఎన్.టి.యు.సి కాంగారు యూనియన్ వినతిమేరకు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి, జలమండలి ఎండి అశోక్ రెడ్డి కు ఆదేశాలు ఇచ్చి ,అనేక సంవత్సరాలుగా పెండింగ్ లోఉన్న జలమండలి ఉద్యోగుల సమస్యలు పరిష్కరానికి కృషి చేయడాన్ని ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, హెచ్ఏండబ్ల్యూడబ్ల్యూ %డ% ఎస్.బి కాంగారు యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ లో బుధవారం ఇటీవలే జలమండలిలో ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులు, ప్రమోషన్లు పొందిన ఉద్యోగులు వారి సమస్యలను పరిష్కరించినందుకు మొగుళ్ళ రాజి రెడ్డి కు శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, జలమండలి ఉద్యోగుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కృషి అభినందనీయమని కొనియాడారు. కాంగ్రెస్ ప్రజాపాలన కు జలమండలి ఉద్యోగుల సమస్యల పరిస్కారమే ఇందుకు నిదర్శనమన్నారు. ఉద్యోగ సమస్యలపై అవగాహన కలిగిన కాంగారు యూనియన్ బలమైన నాయకత్వంవల్లే వారి సమస్యలు వేగంగా పరిష్కరామౌతున్నాయని తెలిపారు. గత 10 సంవత్సరాలు నుండి పెండింగ్ లోఉన్న (7) క్యూ. ఏ. టి పోస్టుల ప్రమోషన్లు ప్రభుత్వం తో చర్చించి,అప్గ్రేడ్ చేయించి ఉద్యోగులకు ఏ. టి. ఓ (క్యూ. ఏ. టి ) లుగా ప్రమోషన్ ఆర్డర్స్ ఇప్పించడం జరిగిందని, అదేవిదంగా క్యూ. ఏ. టి. వింగ్ ఉద్యోగి జె. టి. ఓ వెంకట సుబ్బయ్య కు ఏ. టి. ఓ ( క్యూ. ఏ. టి ) గా రిటైర్మెంట్ రోజున ప్రమోషన్ ఆర్డర్స్ ఇప్పించడం జరిగిందన్నారు. త్వరలో జలమండలి ఉద్యోగులకు దాదాపు రు. 10 లక్షలు విలువ గల ప్రభుత్వ హెల్త్ కార్డు మరియు అడ్మినిస్ట్రేషన్ ఎఫ్ %డ%ఏ / పి %డ%ఏ పోస్టులు అప్గ్రేడ్ చేసి ప్రొనిషన్లు ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి సి. హెచ్. సురేష్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కె. రామరాజు, నాయకులూ కె. రమణా రెడ్డి, రఘునాథ్, నరేందర్, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలుషిత నీటి సరఫరాపై చర్యలు తీసుకోండి : కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నల్లాల ద్వారా సరఫరా అవుతున్న కలుషిత నీటిపై చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన సైనిక్ పురి జల మండలి కార్యాలయంలో వాటర్ వర్క్స్ జీఎం సునీల్ కుమార్ ని మర్యాద పూర్వకం గా కలిసి ఫిర్యాదు చేశారు. బీజే ఆర్ నగర్, వసంతపురి కాలనీ, ప్రశాంత్ నగర్ కాలనీలలో కలు షిత నీటి సరఫరాను అరికట్టా లని, అలాగే వివిధ బస్తీలు, కాల నీలలో వాటర్ ప్రెషర్ తక్కువగా వస్తుందని మహిళలు గగ్గోలు పెడుతున్నారని, నీటి ప్రెషర్ పెంచాలని కార్పొరేటర్ ప్రేమ్ కుమా ర్ కోరారు. ఈ కార్యక్రమం లో డీజీఎం సుప్రియ, మేనేజర్ తేజ స్విని, కాంగ్రెస్ నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## 'తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి'




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం (టీఎస్‌జీఆర్‌ఈ) రాష్ట్ర సమావేశం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. అన్ని జిల్లాల నుండి రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను అమలుచేయాలని ఈసందర్భంగా ఉద్యోగసంఘం నేతలు డిమాండ్ చేసారు. 4 డీఏలు వెంటనే విడుదల చేయాలని కోరారు. పీఆర్‌సీ కమిషన్ రిపోర్టు తెప్పించుకుని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర సబ్‌కమిటీగాని,ముఖ్యమంత్రిగాని పెన్షనర్స్ సంఘాలను చర్చలకు ఆహ్వానించి ప్రభుత్వం పెన్షనర్ల అన్ని సమస్యలపై చర్చించి పరిష్కరించాలని ఉద్యోగులు కోరారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర కమిటీ నిర్వహించింది. జి.దామోదర్‌రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు సీ.చంద్రశేఖర్ ప్రధానకార్యదర్శి. పి.పెంటయ్య కోశాధికారి,విశ్వనాథం సహాధ్యక్షులు,ఆర్.సీతారామయ్య,జి.శ్రీనివాస్‌రెడ్డి,భాగ్యలక్ష్మి–ఉపాధ్యక్షులు,ప్రభాకర్,శరత్‌బాబు,శ్యాంరావు–కార్యదర్శులు,లక్ష్మీనరసింహారావు,శంకర్‌రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఈ సమాశాన్ని సమన్వయం చేసారు. ఈనెల చివరి వరకు తమ డిమాండ్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని నేతలు కోరారు. బి.సుధాకర్ వరంగల్‌నేత పాల్గొన్నారు.

# సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ కమాన్ వద్ద బస్ షెల్టర్ ఏర్పాటు చేయండి

**జోనల్ కమీషనర్ హేమంత్ కుమార్‌కు చీమర్ల కృష్ణారెడ్డి వినతి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ కాలనీ కమాన్ వద్ద ప్రయాణీకుల సౌకర్యార్థం బస్టాండ్ ఏర్పాటు చేయాలని సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ కాలనీ వెల్ఫేర్ అధ్యక్షులు చీమర్ల కృష్ణారెడ్డి కోరారు. నిత్యం వేలాది మంది ప్రయాణీకులు ప్రయాణించే ఈ సాగర్ రహదారిలో ప్రధాన మైన సాగర్ హౌజింగ్ కాలనీ కమాన్ వద్ద నిత్యం వందలాది మంది నగరానికి రాకపోకలు సాగిస్తుంటారని కానీ కాలనీ కమాన్ వద్ద బస్ షెల్టర్ లేక పోవడం వల్ల ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఆనాటి ముఖ్యమంత్రి వర్యులు డా. వైస్ రాజశేఖర్‌రెడ్డి హాయాంలో సాగర్ రహదారిని సిక్స్ వేగా విస్తరించిన సమయంలో తొలగించిన బస్‌షెల్టర్‌ను నేటికి నిర్మించకపోవడం బాదాకరంగా ఉందన్నారు. ప్రయాణీకులు ఎండకు ఎండుతూ, వానకు తడస్తు బస్సుల కోసం వేచి ఉండాల్సిన దుస్థితి ఉందని ఆయన తెలిపారు. ఈ విషయంపై జిహెచ్ఎంసి వారికి, ఆర్టీసి డిపో మేనేజర్‌కు పలు మార్లు వినతి పత్రాలు అందజేసినా కూడా ప్రయోజనం లేకుండా పోయిందని, వారు రావడం పరిశీలించడం లాంటివి జరిగాయి కానీ సమస్య పరిష్కారం కాలేదని చీమర్ల కృష్ణారెడ్డి వాపోయారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమీషనర్ చొరవ తీసుకొని సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ కమీన్ వద్ద బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## గౌతమినగర్ కాలనీలో పర్యటించిన కటికరెడ్డి అరవిండ్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గౌతమినగర్ కాలనీ అధ్యక్షులు సుధాకర్‌గౌడ్ విజ్ఞప్తి మేరకు డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవిండ్‌రెడ్డి బుధవారం కాలనీలో పర్యటించి కాలనీ వాసులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మంజూరు చేయించిన ఓపెన్ జిమ్ పనులు త్వరలో ప్రారంభం కానుండడతో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్న స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాలనీ జనరల్ సెక్రటరీ కిషన్, ఉపాధ్యక్షులు నారాయణరావు, రాజు, జాయింట్ సెక్రటరీ భాస్కర్‌గౌడ్, సుకుమార్, ట్రెజరర్ సాయిబాబా, రవీందర్‌బాబు, మారేశ్వర్‌రావు, శ్రీహరిరెడ్డి, మల్లేశ్వర్‌రావు, గోపిచంద్, కరుణాకర్, గోపాల్, యాదయ్య, శర్మ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## శ్రీ నల్లపోచమ్మ, ముత్యాలమ్మ దేవాలయాన్ని సందర్శించిన ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, అమ్మవారి ఆశీస్సులతో ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. డివిజన్ ఎల్లమ్మబండ లోని ఎన్టీఆర్ నగర్ లో శ్రీ నల్లపోచమ్మ ముత్యాలమ్మ దేవాలయాన్ని నిర్మించారు. బుధవారం ఎన్టీఆర్ నగర్ యువత ఆధ్వర్యంలో పునరుద్ధరణ నిర్మాణం చేస్తున్న ఆలయాన్ని సతీష్ రావు సందర్శించి అమ్మవార్లకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, నాగరాజు, రామకృష్ణ, శివ, ఉమేష్, రాజు, మహేష్, ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మానుదారుడి బరితెగింపుతో కూలిన భారీ చెట్టు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆయిల్ సీడ్ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణం చేపట్టడంతో ఫుట్పాత్పై ఉన్న భారీ చెట్టు కూలిన ఘటన బుధవారం హిమాయత్ నగర్ డివిజన్లో జరిగింది. భవన యజమాని నిబంధనలకు విరుద్ధంగా ఫుట్పాత్ ను ఆక్రమించి సెల్లార్ ను తవ్వినా అధికారులు కండ్లు మూసుకోవడమే దీనికి కారణంగా కనిపిస్తుంది. నిరంతరం భవన నిర్మాణాలను పరిశీలించాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ దుర్ఘటన సంభవించింది. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సెల్లార్లు తవ్వడం నేరం. వీటితో పక్క భవన సముదాయాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంటుంది. కానీ జిహెచ్ఎంసి నిబంధనలను అతిక్రమించి భారీ ఎత్తున జరిపన సెల్లార్ తవ్వకం కారణంగానే పచ్చని చెట్టు కూలిపోయింది. 30 సంవత్సరాల వయసున్న చెట్టును కూల్చిన భవన యజమానిపై చట్టరీత్య అధికారులు చర్యలు తీసుకోవాలి. ఘటన తెలిసిన వెంటనే స్థానిక కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్, డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ తో కలిసి ప్రదేశాన్ని సందర్శించారు. పరిస్థితి తీవ్రతను అంచనా వేసి ప్రమాద తీవ్రతను సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ కు వివరించారు. ఆ ప్రదేశంలో ఉన్న మిగిలిన చెట్లకు ప్రమాదం వాటిల్లకుండా చర్యలు చేపట్టాల్సిందిగా ఆమె కోరారు.

# ట్రాక్టర్ ఎమల్షన్ 'గృహశోభ' రంగుల గైడ్ ఆవిష్కరణ

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తెలుగు ప్రజల నిత్యజీవితంలో భాగమైన టీవీ సీరియల్స్ ఇప్పుడు వారి ఇళ్ల అలంకరణకు స్ఫూర్తిగా మారాయి. భారతదేశంలో ప్రముఖ పెయింట్ తయారీ సంస్థ అయిన ఏషియన్ పెయింట్స్ తాజాగా 'ట్రాక్టర్ ఎమల్షన్ గృహశోభ' పేరుతో ఓ ప్రత్యేక రంగుల గైడ్ను ఆవిష్కరించింది. తెలుగు రాష్ట్రాల వినియోగదారుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ గైడ్ తెలుగు టీవీ సీరియల్స్లోని ఇంటి సెట్టింగ్స్ను ప్రతిబింబిస్తూ రూపొందించబడింది. ఈ గైడ్లో ప్రధానంగా 'కార్తీకదీపం 2', 'గుండె నిండ గుడి గంటలు', 'ఇంటింటి రామాయణం' వంటి అత్యధికంగా వీక్షించబడే సీరియల్స్లో కనిపించే ఇంటి లోపలితనాన్ని ప్రదర్శించే రంగుల షేడ్స్ను ఎంపిక చేశారు. నటీమణులు ప్రేమి విశ్వనాథ్, అమూల్య గౌడ్, పల్లవి రామిశెట్టి పోషించిన ప్రముఖ పాత్రల ద్వారా ప్రేక్షకులకు మక్కువ కలిగిన ఇంటి వాతావరణం ఆధారంగా రూపొందించిన ఈ గైడ్ వినియోగదారులకు తమ ఇంటికి సరిపోయే రంగులను ఊహించుకునేలా మార్గనిర్దేశం చేస్తుంది. ఈ సందర్భంగా ఏషియన్ పెయింట్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అమిత్ సింగ్లే మాట్లాడుతూ రంగులు అంటే కేవలం ద్రవ పదార్థాలు కాదు, అవి భావోద్వేగాలకు, సంస్కృతికి ప్రతీకలు. ట్రాక్టర్ ఎమల్షన్ గృహశోభ ద్వారా ఆ భావాలను రంగుల రూపంలో ప్రతిఫలింపజేస్తున్నాం. తెలుగు ప్రజల అభిరుచులు, స్థానిక సంస్కృతిని ప్రతిబింబించేలా ఈ గైడ్ రూపుదిద్దుకుంది."ఈ రంగుల గైడ్లో గదుల వారీగా ప్రత్యేకంగా ఎంపిక చేసిన 65 షేడ్స్, స్టెన్సిల్ డిజైన్లు, డెకరేషన్ సూచనలు, అలంకరణ మార్గదర్శకాలు ఉన్నాయి. వినియోగదారులు తమ కలల ఇంటిని ఎలా రూపొందించుకోవాలో, రంగుల ఎంపిక ఎలా చేయాలో ఈ పుస్తకం సులభంగా చూపిస్తుంది. ట్రాక్టర్ ఎమల్షన్



తక్కువ ఖర్చుతో ఉత్తమ గుణాత్మకత కలిగిన ఇంటీరియర్ పెయింట్గా పేరుగాంచింది. మసకబారని లక్షణం, నాలుగేళ్ల వారంటీ వంటి ప్రత్యేకతలతో తెలుగు ఇళ్లలో విశ్వసనీయతను సాధించింది. వినియోగదారులకు లభ్యత విధానం ఫిజికల్ కాపీ కోసం ఏషియన్ పెయింట్స్ డీలర్ అవుట్లెట్ను సందర్శించవచ్చు." ఏపీ ట్రాక్టర్" అని టైప్ చేసి 56161 నంబరుకు ఎస్ఎంఎస్ పంపితే గైడ్ను ఇంటికే పంపిస్తారు. డిజిటల్ షేడ్ గైడ్ కోసం ఏషియన్ పెయింట్స్ వెబ్సైట్ను సందర్శించాలి లేదా " ఏషియన్ పెయింట్స్ గృహ శోభ ఆన్లైన్లో సెర్చ్ చేయాలి. ఈ గైడ్ ద్వారా ఇంటి అలంకరణను టీవీ తెరపై కనిపించే ఆకర్షణీయ ఇంటి వాతావరణం స్థాయికి తీసుకెళ్లే అవకాశం వినియోగదారులకు లభిస్తుంది. తెలుగు ప్రేక్షకులకు, టీవీ ప్రేరణతో కూడిన డిజైన్లు, రంగుల ఎంపికలో స్పష్టతను ఇవ్వడం ద్వారా గృహశోభ గైడ్ తమ ఇంటికి కొత్త దిశను చూపించబోతోంది.

## జూబ్లీహిల్స్ జిమ్ఖానా క్లబ్లో సంజయ్ గౌడ్ కుమారుడు ఒంకార్ జన్మదిన వేడుకలు





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ జిమ్ఖానా క్లబ్ ప్రాంగణంలో యూసఫ్ గూడ మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్ కుమారుడు ఒంకార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరగాయి. ఈ వేడుకకు పలువురు ప్రముఖులు, రాజకీయ నేతలు హాజరై ఓంకార్ కి ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు డిసిసి అధ్యక్షుడు అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, యూసఫ్ గూడ మాజీ కార్పొరేటర్, జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ మురళి గౌడ్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు వెంకట్ స్వామి, వ్యాపారవేత్త అజయ్ గౌడ్ తో పాటు అతిథులందరూ ఒంకార్కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా విచ్చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలో పలువురు యువ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# చిత్రపురి పబ్లిక్ స్కూల్లో ఉచిత ఆరోగ్య శిబిరం

## డాక్టర్స్ డే జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమం





హైదరాబాద్, మేజర్ న్యూస్: డాక్టర్ ప్రభాకర్ రెడ్డి గారి జన్మదినం, అంతర్జాతీయ డాక్టర్స్ దినోత్సవం సందర్భంగా మంగళవారం చిత్రపురి పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో మెడికవర్ హాస్పిటల్ వారి నిపుణులైన స్పెషలిస్ట్ డాక్టర్ల ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ చెకప్ క్యాంప్నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ వల్లభనేని, సెక్రటరీ పి.ఎస్.ఎన్. దొర, ఇంచార్జ్ కొంగర రామకృష్ణ ప్రసాద్, స్కూల్ ప్రిన్సిపాల్ కరుణ బిందు సమన్వయంతో, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఇది స్కూల్ విద్యార్థులకు మొదటిసారి నిర్వహించిన వైద్య పరీక్ష శిబిరం కావడం గమనార్హం. ఇది పిల్లల ఆరోగ్యంపై అవగాహన పెంచడంలో ఒక గొప్ప అడుగు. ఇకపై కూడా చిత్రపురి పబ్లిక్ స్కూల్ తరఫున ఇలాంటి అనేక ఉపయోగకర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# ఆలోకనం ఆవిష్కరణ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :పద్మ శ్రీ కొలకలూరి ఇనాక్ 87 వ పుట్టినరోజు వేడుకలు త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఆలోకనం పేరుతో ఇనాక్ కవిత్వం కథలు సంస్కరణ వాదం పై 24 వ్యాసాల సంకలనాన్ని ఆవిష్కరించారు. ఆనందరావు ఈ వ్యాసాలను రచించారు. ఆయాచితం శ్రీధర్ తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ పూర్వ అధ్యక్షులు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఇనాక్ తోపాటు రచయిత డా. కల్లూరి ఆనందరావు గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి చక్రపాణి పాల్గొన్నారు. పుస్తకాన్ని డా .నందిరాజు కల్యాణి పుస్తక సమీక్ష చేశారు. డా. కే.యశస్వి కే.రాహుల్ తేజ కే.చైతన్య పాల్గొన్నారు. కే.ఉదయ మణి సంయుక్త ఎం. రేణుక పి.నిర్మల జి. విజయ లక్ష్మి ఎన్ రాజేంద్ర జీ.కామాక్షి – భక్తి గీతాలను ఆలపించారు. ఇనాక్ తనకు వెలుగు రేఖ అని ఆనందరావు అన్నారు. వివక్షకు గురైనవారికి కొత్త వెలుగు చూపి ఇనాక్ మార్గదర్శి అన్నారు



బీజేపీ తెలంగాణ రాష్ట అధ్యక్షుడుగా నియమితులైన ఎన్.రాంచందర్ రావును బుధవారం మౌలాలికి చెందిన సీనియర్ నేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు సింగం లింగారావు మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.
**–మల్కాజిగిరి, మేజర్ న్యూస్:**

# జలమండలిలో 53 మంది ఉద్యోగులు పదవీ విరమణ



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):జలమండలిలో వివిధ హోదాల్లో పనిచేసిన 53 మంది ఉద్యోగులు పదవీ విరమణ చేశారు. బోర్డు పరిధిలోని పలు డివిజన్లలో పనిచేసిన వీరంతా.. గత నెల 30న పదవీ విరమణ పొందారు. ఇందులో ముగ్గురు డిప్యూటీ జనరల్ మేనేజర్లు, ముగ్గురు సీనియర్ ఆఫీసర్లలతో పాటు మరో 47 మంది వివిధ హోదాలో పనిచేశారు. వీరందర్నీ ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యుటీ వంటి ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, సీజీఎం సురేష్, జీఎం సరస్వతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ చలో అమెరికా కన్సోలేట్ ముట్టడి భగ్నం




▶▶ అమెరికా చేతిలో తొత్తుగా మారిన నరేంద్రమోదీ

▶▶ మోడీ విధానాలపై పోరాడుదాం

▶▶ విద్యార్థి నేతలను అక్రమ అరెస్ట్ చేసిన పోలీసులు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ప్రయోజనాలను ట్రంప్ కు తాకట్టు పెట్టిన మోడీ విధానాలు నశించాలని, అమెరికా చేతిలో తొత్తుగా మారిన నరేంద్రమోదీ అని, భారతీయులపై అమెరికా దుర్మార్గ చర్యలు ఆపాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఛలో అమెరికా రాయబార కార్యాలయ(అమెరికన్ కాన్సులేట్) ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. బుధవారం హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ నుండి ర్యాలీగా వెళ్లిన నేతలను,ర్యాలీని అడ్డుకుని తోపులాటలో పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. మోడీ, ట్రంప్ వేషధారణలతో , నల్ల చొక్కాలను ధరించి నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు మాట్లాడుతూ.. దివాళా కోరు ఉగ్రవాద ప్రేరేపిత దేశం పాకిస్తాన్ కు అమెరికా రెడ్ కార్పెట్ వేస్తూ తన సామ్రాజ్యవాద విష పోకడలను అనుసరిస్తుందని ధ్వజమెత్తారు. ఔర్ ఏక్ బార్ ట్రంప్ సర్కార్ అంటూ అమెరికాలో జరిగిన అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో మోడీ ట్రంప్ గెలుపు కోసం భారతీయులతో మీటింగ్ ఏర్పాటు చేసి ట్రంప్ ను గెలిపించాలని మోడీ కోరడం సిగ్గు చేటు అన్నారు. అనంతరం ఎన్నికల్లో గెలిచిన ట్రంప్ భారతీయులపై తన కర్కషాన్ని ప్రదర్శించాడన్నారు.ఇటీవల కాలంలో జరిగిన భారత్, పాక్ యుద్ధాన్ని తానే ఆపానని ట్రంప్ నిసిగ్గుగా మీడియాకు చెప్పినా, మోడీ ఖండించలేదన్నారు. వాస్తవానికి అమెరికాలోని వైట్ హౌస్ లో ట్రంప్, పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీమ్ మునీర్ ను ఆహ్వానించిన సందర్భంలోనే , మన దేశ ప్రధానమంత్రి మోడీ ను ఆహ్వానించడం, మన ప్రధాని హాజరవ్వడం చూస్తే ట్రంప్ 140కోట్ల ప్రజలను అవమానించడమేనని వారు ధ్వజమెత్తారు. ఐ లవ్ పాకిస్తాన్ అంటూ ట్రంప్ పలుమార్లు అన్నాడని, వ్యాపార దృక్పథంతో మాత్రమే ట్రంప్ ఆలోచిస్తునాడే తప్ప, భారత్ తో స్నేహ సంబంధం పచ్చి మోసం,దగా అని అన్నారు. ఇటీవల పాకిస్తాన్కు ప్రపంచ బ్యాంకు నుండి 15వేల కోట్లు రుణాలు ఇప్పించింది ట్రంప్ కాదా? ట్రంప్ భారత్ కు చేస్తున్న దుర్మార్గాలను నరేంద్ర మోదీ ఖండించకుండా, 140కోట్ల ప్రజల సార్వభౌమత్వాన్ని, సమగ్రతను తాకట్టు పెట్టొచ్చా? ఇప్పటికైనా సామ్రాజ్యవాద అమెరికా నీచ పోకడలను మోడీ వ్యతిరేకించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బిజ్జ శ్రీనివాసులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సల్మాన్ బేగ్, ఎండీ. కుతుబ్, రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్ అలీ ఖాన్,శేఖర్, కళ్యాణ్, నాగరాజు, మోసిన్ ఖాన్, మధుకర్, మధు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## అశోక వన్ మాల్‌లో రూబిక్స్ క్యూబ్ ఉత్సవం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ :నవ యువత మేధస్సుకు, వేగానికి ప్రతీకగా అశోక వన్ మాల్ లో ఘనంగా నిర్వహించిన "థ్రిల్లింగ్ రూబిక్స్ క్యూబ్ ఛాంపియన్‌షిప్" విశేష స్పందన పొందింది. వరల్డ్ క్యూబ్ అసోసియేషన్ సహకారంతో జరిగిన ఈ పోటీలో 2%ఇ2ఇ2, 3ఇ3ఇ3, 4ఇ4ఇ4, 5ఇ5ఇ%5 విభాగాల్లో ఉత్సాహభరితమైన పోటీలు జరిగాయి.ఈ మేధో సమరంలో పాల్గొన్న యువ క్యూబర్లు చకచకా సమస్యల పరిష్కారంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. వేగం, నైపుణ్యం, దృష్టి, లెక్కలేనన్ని ప్రాక్టీస్‌ల మేళవింపుతో ఈ పోటీలు నడిచాయి. అన్ని స్థాయిల పోటీదారులకు ప్రవేశం కల్పించగా, కొంతమంది ప్రొఫెషనల్ క్యూబర్లు అసాధారణ ప్రదర్శన చేశారు. పాల్గొనేవారికి ప్రశంసా గుర్తుగా ఉచిత మెక్‌డొనాల్డ్స్ భోజనం, ధృవీకరణ పత్రాలు అందించగా, విజేతలకు డెకాథ్లాన్ గిఫ్ట్ వోచర్లు, మెరిసే ట్రోఫీలను బహూకరించారు.ఈ సందర్భంగా నిర్వహకులు జైదీప్ రెడ్డి మాట్లాడుతూ "ఇది కేవలం పోటీ కాదు... యువతకు కలిసి రావడానికి, సృజనాత్మకతను వెలిగించేందుకు ఒక వేదిక. కు మా ప్రత్యేక కృతజ్ఞతలు"అన్నారు.సంఘటనకు మంచి స్పందన రావడంతో, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని మేధో ఉత్సవాలను నిర్వహించేందుకు మాల్ యాజమాన్యం సన్నద్ధమవుతోంది.

## ఘనంగా షేక్ సత్తార్ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ డివిజన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ సత్తార్ పుట్టినరోజు వేడుకలు కెపిహెచ్బి కాలనీ లో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు, వివిధ సంఘాల నాయకులు, అసోసియేషన్ సభ్యులు, ఆత్మీయ మిత్రులు, శ్రేయోభిలాషులు, పార్టీలకతీతంగా, మతాలకతీతంగా షేక్ సత్తార్ ను శాలువాలతో సత్కరించి కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ షేక్ సత్తార్ మంచికి మారుపేరని, ఎవరు ఆపదల్లో వున్నా నేనున్నానంటూ వెంటనే వచ్చి వారిని ఆదుకుంటారని అన్నారు. అందరితో కలిసి మెలిసి ఆప్యాయతో ఆత్మీయంగా ఉంటూ ప్రజలకు సేవ చేసే స్వభావం కలిగిన వారని కొనియాడారు.

## పద్మ అవార్డుల గ్రహీత డాక్టర్ దువ్వూరి నాగేశ్వర్ రెడ్డికి ఘన సన్మానం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భారతదేశంలో మూడు పద్మ అవార్డులను అందుకున్న తొలి వైద్యుడుగా డాక్టర్ దువ్వూరి నాగేశ్వరరావు రెడ్డి గొప్ప వైద్య వేత్త అని అని పలువురు వక్తలు అభివర్ణించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) నార్త్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఐదవ ఐఎంఏ తెలంగాణ స్టేట్ కన్ హ2025 కార్యక్రమంలో భాగంగా ప్రపంచ గ్యాస్ట్రో ఎంటరాలజీ గురు, ఏఐజి చైర్మన్ డాక్టర్ దువ్వూరి నాగేశ్వర్ రెడ్డికి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎయిమ్స్ న్యూఢిల్లీ మాజీ డైరెక్టర్ పద్మశ్రీ డాక్టర్ రణదీప్ గులేరియా గౌరవ అతిథిగా పాల్గొని వాయు కాలుష్యం, వన్ హెల్ త్ అనే అంశంపై ప్రసంగించారు. వాతావరణ కాలుష్యం మనుషులపైనే కాదు జంతువులు, మొక్కలు, ఆహార వ్యవస్థల పైన కలిగించే ప్రభావాన్ని ఆయన వివరించారు. వన్ హెల్త్ ఎన్విరాన్మెంట్ అండ్ వన్ హెల్త్ అనేవి కలిపిన పరిసరాల జీవవైవిధ్య ఆలోచనలను ఆయన ఉద్ఘాటించారు. ఐ ఎం ఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి తన వైద్య ప్రయాణంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి సురేంద్రనాథ్ డాక్టర్ జి ఆర్ గణేష్ రావు డాక్టర్ బి సాయి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫేమస్ అవ్వడానికి హత్య

### రౌడీ షీటర్ హత్య కేసును ఛేదించిన పోలీసులు...



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గత నెల 29వ తేదిన రౌడీషీటర్ సయ్యద్ షాహిద్ తోటి స్నేహితుడిని బెదిరిస్తూ అతడి చేతిలోనే హత్యకు గురయ్యాడు. ఈ హత్య కేసును చేదించిన కూకట్ పల్లి పోలీసులు ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్ తరలించారు. బుధవారం కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. బోరబండ పండిత్ నెహ్రూ నగర్ కు చెందిన సయ్యద్ షాహిద్ (26) రౌడీ షీటర్ చలామణి అవుతూ పలువురిని బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేస్తూ ఉండేవాడు. అతడి స్నేహితుడు సమీర్ ఖాన్ ఇంస్టాగ్రామ్ లో ఫేమస్ గా పనిచేస్తున్నాడు. ఇతడికి ఇరవై మూడు వేల మంది ఫాలోవర్స్ ఉండగా నెలకు కొంత ఆదాయం వస్తుంది. అయితే వచ్చిన ఆద్దాయంలో నెలకు 5000 రూపాయలు ఇవ్వాలని రౌడీషీటర్స్ సయ్యద్ షాహిద్ డిమాండ్ చేశాడు. ఇది మనసులో పెట్టుకొని ఎలాగైనా సయ్యద్ ను హత్య చేయాలని తన తోటి స్నేహితులైన హనక్ ఆలియాస్ మున్నా, ఎండి సాజిద్ తో కలసి గతల నెల రోజులుగా పథకం వేశారు. అతన్ని అంతముందిస్తే తాము కూడా స్థానిక రౌడీషీటర్లు గా స్థిరపడొచ్చు అని అనుకున్నారు. అయితే మరో స్నేహితుడు పవన్ పుట్టినరోజును ఆసరాగా చేసుకుని సయ్యద్ సాహిద్ తోపాటు మున్నా, సాజిద్, సమీర్ అందరు కలిసి దేవిస్తాన్ హెూమ్స్ వెనక భాగంలోని ఖాళీ ప్రదేశంలో మద్యం సేవించారు. మద్యం మత్తు లోకి జారుకున్నాక సాజిద్ బీర్ బాటిల్ తో గొంతుపై పొడిచి రాళ్లతో తలపై మోది హత్య చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు. ఈ సమావేశంలో కూకట్ పల్లి ఏసీపి రవి కిరణ్ రెడ్డి, సిఐ రాజేష్, డిఐ వెంకటేశ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసిజి ఫౌండేషన్ వారిచే ఘనంగా వైద్యుల దినోత్సవ వేడుకలు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃజాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎసిజి ఫౌండేఫన్ వైద్యుల నిస్వార్ధ సేవలను స్మరించుకుంటు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎసిజి ఫౌండేషన్ ప్రధాన సలహాదారుగా ఉన్న డా. లక్ష్మీకాంతం రిటైర్డ్ ఐఎఎస్ ముఖ్య అతిథిగా హాజరై వైద్యులు చేస్తున్న సేవలు, ముఖ్యంగా మానసిక రోగ్యం, కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో వారు చూపిన ధైర్యాన్ని పశంసించారరు. పర్యావరణ ప్రేమికులు డా. మార్కండేయులు మాట్లాడుతూ పశ్చిమబెంగాల్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా, ప్రఖ్యాత వైద్యుడుగా పేరొందిన డా. బిదాన్‌చంద్ర రాయ్ జయంతిని గుర్తుచేస్తు వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారరు. ఆయన చెట్లను నాటి పర్యావరణ పరిరక్షణలో వైద్యుల పాత్రను వివరించారు. డా. వెంకట్ నోముల రాసిన డా. మార్కండేయులు జీవిత విశేషాల పత్రికను ముఖ్య అతిధి ఆవిష్కరించారు. అందులో ప్రధానంగా 154 సార్లు రక్తదానం చేసిన అత్యున్నత రికార్డు, వేల సంఖ్యలో మొక్కలు నాటి పచ్చదనానికి తోడ్పాటు, ఉచిత వైద్య శిబిరాలు, వివిధ మానవీయ సేవా కార్యక్రమాలను వివరించారు. డా. రవీందర్ మాట్లాడుతూ వైద్యుల కర్తవ్యం రోగిని మార్చడమే కాదు ప్రకృతిని కాపాడడం కూడా అన్నారు. ముఖ్య అతిధి పలు9వురు వైద్యులను సత్కరించారు. కోవిడ్ సమయంలో వైద్యులు ఎదుర్కొన్న శారీరక, మానసిక ఒత్తిడులను సేవలు ఉన్న వారి త్యాగాలను ఆయన ప్రస్థావిస్తు ఇసిజి ఫౌండేషన్ సేవలపై అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలోడా. సునీత, డా. విద్యా సాగర్, ఆ. అలీ, డా. ఇరేష్, డా. ఉమా మహేశ్వరి, డా. రామక్రిష్ణ, సుదర్శన్, శాంతన్‌కుమార్, ఇసిజి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సంతోష్ నగర్‌లో మౌలిక వసతులు కల్పనకు చర్యలు : మేకల రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని సంతోష్ నగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటానని బీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాము యాదవ్ హమీనిచ్చారు. నూతనంగా ఎన్నికైన సంతోష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సాయినగర్ లోని కార్పొరేటర్ సునీత యాదవ్ కార్యాలయంలో బీఆర్ఎస్ నేత మేకల రాముయాదవ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. సంతోష్ నగర్ కాలనీలో మంచినీటి సమస్య ఉందని, ఒక పవర్ బోరు మంజూరు చేయాలని, అదే విధంగా స్పీడ్ బ్రేకర్ లు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరారు. దీనికి రాముయాద వ్ సానుకూలంగా స్పందించి, సాధ్యమైనంత త్వరలో మీ సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సంతోష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు బ్రహ్మయ్య, రాము, కిట్టు, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సీతాఫలమండి డివిజన్‌లో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మారావు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: అభివృద్ధి పథంలో సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అగ్ర స్థానంలో నిలుపుతామని, నిధుల కొరతకు వెనుకాడకుండా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫలమండి డివిజన్ పరిధిలో బుధవారం సుమారు రూ.75 లక్షల విలువచేసే వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పద్మారావు గౌడ్ ప్రారంభించారు. చిలకలగూడాలోని వెంకటేశ్వర నగర్ లో రూ.25 లక్షలు, మార్కండేయ నగర్‌లో రూ.28 లక్షలతో రోడ్డు నిర్మాణం పనులు, సీతాఫలమండి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో రూ.14 లక్షల ఖర్చుతో మరమ్మత్తు పనులను పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు ఏ ఇబ్బందులు ఎదుర్కోకుండా జాగ్రత్తలు తీసుకున్నామని, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సూచించారు. అధికార యంత్రాంగం వర్షాకాలంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, స్థానిక కార్పొరేటర్ లతో సమన్వయం ఏర్పరుచుకోవాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా సూచించారు. కార్పొరేటర్ సామల హేమ మాట్లాడుతూ సీతాఫలమండి డివిజన్‌లో వివిధ



అభివృద్ధి పనులను చురుకుగా చేపడుతున్నామని తెలిపారు. బీఆర్ఎస్ యువ నేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్, అధికారులు స్వర్ణలత, కౌశిక్‌లతో పాటు వివిధ విభాగాల అధికారులు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యురాలిగా ఎన్నికైన నగర సీనియర్ మహిళా నాయకురాలు బండారి రాధిక



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.జె.పి. పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలిగా కార్వాన్ నియోజకవర్గంకు చెందిన నగర పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు బండారి రాధిక ఎన్నికయ్యారు. ఈమేరకు మంగళవారం పార్టీ కేంద్ర ఆధిష్టానం తరపున కేంద్ర మంత్రి శోభ కరణ్ లేజా తరపున పార్టీ సీనియర్ నేత బి.జె.పి. పార్టీ జాతీయ కౌన్సిల్‌కు ఎన్నికయిన వారి పేర్లను పార్టీ సమావేశంలో ప్రత్యేకంగా బండారి రాధిక పేరును పార్టీ ఆధిష్టానం ప్రకటించారు. ఈ సందర్భంగా బండారి రాధిక మాట్లాడుతూ బి.జె.పి. పార్టీ జాతీయ ఆధిష్టానం తనను పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలిగా ఎన్నిక చేసినందుకు పార్టీ అధ్యక్షులు జె.పి. నడ్డా,కేంద్ర మంత్రులు జి. కిషన్‌రెడ్డి,బండి సంజయ్, రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్,బి.జె.పి. రాష్ట్ర నూతన అధ్యక్షులు ఎన్. రాంచందర్‌రావులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆమె చెప్పారు. పార్టీ ఆధిష్టానం తనమీద ఎంతో నమ్మకంతో బి.జె.పి. జాతీయ కౌన్సిల్ సభ్యురాలిగా నియమించినందుకు,తాను తన కర్తవ్యాన్ని ఏమాత్రం విస్మరించకుండా నిరంతరం పార్టీ అభ్యున్నతికి, పార్టీ పటిష్టతకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు. జాతీయ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు తాను పూర్తిగా కట్టుబడి ఉంటానని, పార్టీ ఆధిష్టానం తనకు అప్పగించిన బాధ్యతలను తు.చ. తప్పకుండా నిర్వహించి, పార్టీ అభ్యున్నతికి,పార్టీ పటిష్టతకు తనవంతు బాధ్యతగా పూర్తిగా పాటుపడతానని,తనకు ఈ అవకాశం కల్పించిన బి.జె.పి. పార్టీ జాతీయ ఆధిష్టానానికి తాను ఎంతో రుణపడి ఉన్నానని ,వారందరికి పేరు,పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు బండారి రాధిక తెలిపారు.

# నకిలీ న్యాయవాదుల కట్టడికి కఠిన చర్యలు తీసుకోవాలి : సీనియర్ న్యాయవాది తిరుపతి వర్మ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: న్యాయవాద వృత్తి గౌరవాన్ని కాపాడేందుకు నకిలీ న్యాయవాదుల కట్టడికి బార్ అసోసియేషన్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని టి.పి.సి.సి లీగల్ సెల్ అధికార ప్రతినిధి తిరుపతి వర్మ డిమాండ్ చేశారు. సరైన విద్యార్హతలు లేకుండా కొందరు వ్యక్తులు న్యాయవాదులుగా చెలామణి అవుతూ నిజమైన న్యాయవాదుల ప్రతిష్టను దిగజార్చుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.నాంపల్లి, రంగారెడ్డి వంటి ప్రముఖ కోర్టుల్లోనూ నకిలీ న్యాయవాదులు క్రియాశీలంగా వ్యవహరిస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. బార్ కౌన్సిల్ అర్హత సర్టిఫికెట్ లేకుండానే న్యాయవాదులుగా వ్యవహరించే వారిపై తగిన ఆధారాలతో బార్ అసోసియేషన్‌లకు పిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.నిజమైన న్యాయవాదుల గౌరవాన్ని కాపాడేందుకు అసోసియేషన్లు మరింత కఠినంగా వ్యవహరించాలని కోరారు. అర్హతలు లేకుండా న్యాయవాద వృత్తిని దిగజార్చే వారిపై ఆధారాలతో ఫిర్యాదు చేయాలని సహచర న్యాయవాదులకు ఆయన విజ్ఞప్తి చేశారు.ఇలాంటి నకిలీ న్యాయవాదుల కారణంగా న్యాయవ్యవస్థ ప్రతిష్ఠకు భంగం కలగడమే కాక, న్యాయ సేవలు పొందే ప్రజలు కూడా మోసపోతున్నారని అన్నారు. ఈ సమస్యను పూర్తిగా నిర్మూలించేందుకు బార్ అసోసియేషన్లు, బార్ కౌన్సిల్‌లు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని తిరుపతి వర్మ డిమాండ్ చేశారు. తెలంగాణ బార్ అసోసియేషన్ మంగళ వారం పలువురు నకిలీ న్యాయవాదుల ను గుర్తించి వారిని వృత్తి లో కొనసాగకుండా అధికారిక ప్రకటనలో పేర్కొంది. రాష్ట్రం లో 9 మంది నీ ఇప్పటి వరకు గుర్తించి వారి ఫోటోలతో వారి వివరాలను తెలియజేసేలా అన్ని బార్ అసోసియేషన్ లకు సమాచారాన్ని అందించింది. ఇంకా కూడా అనేకమంది ప్రాక్టీస్ చేస్తూ న్న ఇలాంటి నకిలీ న్యాయవాదుల ను గుర్తించే ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని పలువురు సీనియర్ న్యాయవాదులు డిమాండ్ చేశారు.

# బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవ వేడుకల్లో పోలీసు బందోబస్తులో పాల్గొన్న నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బల్కంపేటలోని శ్రీ ఏల్లమ్మ ,పోచమ్మ దేవాలయంలో జరుగుతున్న వార్షిక కళ్యాణోత్సవ వేడుకలను పురస్కరించుకుని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తన కిందిస్థాయి అధికారులతోకల్సి భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటుచేసి,శాంతిభద్రతలను స్వయంగా పర్యవేక్షించారు. భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవాలకు విచ్చేసిన భక్తుల సౌలభ్యం,భద్రత ను కల్పించడం ఎంతో ముఖ్యమని, భక్తులందరు ఏలాంటి ఆందోళనకు గురికుండా అమ్మవారిని ఎంతో భక్తిభావంతో అమ్మవారిని దర్శించు కునేవి. దంగా తమవంతు పూర్తి భద్రత చర్యలు చేపట్టినట్లు ఆయన చెప్పారు. పోలీసు ఉన్నతాధికా రులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి,రద్దీని నియంత్రిణ ,ట్రాఫిక్ నిర్వహణ, నిఘా,భద్రతా తనిఖీలను పర్యవేక్షిస్తున్నామని, భక్తులందకు విధి నిర్వహణలోనున్న తమ పోలీసుల కు పూర్తి సహకారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర అదనపు కమీషనర్ విక్రమ్ సింగ్ మాన్,ట్రాఫిక్ జాయింట్ సి.పి.డి. జోయల్ డేవిస్,ట్రాఫిక్ డి.సి.పి. రాహుల్ హెగ్డే,వెస్ట్ జోన్ డి.సి.పి. విజయ్‌కుమార్,ఎస్.బి. డి.సి.పి. కె. అపూర్వరావు, హెడ్ క్వార్టర్స్ డి.సి.పి. రక్షిత కృష్ణ,,ఇతర పోలీసు అధికారులు, స్థానిక పోలీసు అధికారులు, అదనపు పోలీసు బలగాలు పాల్గొన్నారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన జీడిమెట్ల రుక్మిణి ఎస్టేట్ కాలనీవాసులు, ఆకుల సతీష్






జీడిమెట్ల మేజర్ న్యూస్ : జీడిమెట్ల రుక్మిణి ఎస్టేట్ కాలనీవాసులతో బీజేపీ నాయకులు కలిసి ఫిర్యాదు చేయడంతో అదే రోజు పార్కులో ఆక్రమణలు కూల్చివేయడమే కాకుండా కాంపౌండ్ వాల్ నిర్మించి, పార్క్ బోర్డు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా హైడ్రా అధికారులే పార్కు కబ్జాపై పోలీస్ లకు ఫిర్యాదు చేయడంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు, హైడ్రా సిబ్బందికి జీడిమెట్ల రుక్మిణి ఎస్టేట్ కాలనీవాసులు, ఆకుల సతీష్, జయశంకర్ టీం బుధవారం కృతజ్ఞతలు తెలియజేశారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో జూన్ 30వ తారీకు హైడ్రా అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పార్కు నందు ఆక్రమణ నిర్మాణం, డాక్యుమెంట్స్ వంటి అంశాల ఆధారంగా ప్రభాకర్ గౌడ్ పై పోలీస్ కేసు నమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు. పార్క్ నందు అక్రమన, అక్రమ అనుమతులు, అక్రమ నిర్మాణాలు చేసిన చర్యలు తీసుకోకుండా సహకరించిన డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంత జరిగిన కనీసం పోలీసులకి ఫిర్యాదు చేయకపోవడం జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యంతో పాటు పార్కుల ఆక్రమణదారులకి ప్రత్యక్షంగా పరోక్షంగా గాని సహకరించడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు క్రిమినల్ కేసు పెట్టాలని, అనుమతులు రద్దు చేసి, పార్కును అభివృద్ధి చేయాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.

# శ్రీ చైతన్య కొంపల్లి-5 శాఖలో హరిత భారత్ కార్యక్రమం






హైదరాబాద్, మేజర్‌న్యూ :కొంపల్లిలోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల కొంపల్లి-5 బ్రాంచ్‌లో జరిగిన 'స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం' లో భాగంగా హరితభారత్ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్, విద్యార్థుల ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సాయి కృష్ణ మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షితః, పచ్చని చెట్లు మన ప్రగతికి మెట్లు అని అన్నారు. మనమందరం పర్యావరణాన్ని పరిరక్షించాలంటే ప్రతి ఒక్కరూ ఒక్కొక్క మొక్కను నాటాలని అదే మన భావితరానికి పునాదిగా ఎదుగుతుందని, వారధిగా నిలబడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొంపల్లి జోన్ ఏజీఎం జివి రమణ రావు, ఆర్ఐ చక్రి పాఠశాల ప్రిన్స్మల్ సాయికృష్ణ హాస్టల్ ప్రిన్స్మల్ చందు, డీన్ గోవింద్ వైస్ ప్రిన్స్మల్ మహేష్, జోనల్ కోఆర్డినేటర్ రవి, ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ అన్నపూర్ణ,ఐపిఎల్ ఇన్చార్జి సీతారాం రెడ్డి, ఐకాన్ ఇన్చార్జి రాములు , సి బ్యాచ్ ఇంచార్జ్ బాలరాజు,ఎం పి ఎల్ ఇన్చార్జి సందీప్,ఏవో రాజేష్ ప్రైమరీ ఇన్చార్జి వాసవి, ఉపాధ్యాయా, ఉపాధ్యాయులు, విద్యార్థి, విద్యార్థులు, హాస్టల్ వార్డెన్లు పాల్గొని మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# అంగరంగ వైభవంగా సురభి రవీందర్ రావు జన్మదిన వేడుకలు

## పార్టీలకతీతంగా తరలివచ్చిన అభిమానులు






కూకట్ పల్లి మేజర్ న్యూస్: బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా సురభి రవీందర్ రావు కుమార్తె రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి కేక్ కట్ చేసి తండ్రి సురభి రవీందర్ రావు కు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకల్లో బిజెపి నాయకులుమార బో యిన రవి కుమార్ యా దవ్, వడ్డేపల్లి రాజే శ్వర రావు, నరేందర్ రెడ్డి, ఏ గోపాల రావు తో పాటు విద్యావేత్తలు, బిజెపి కార్యకర్తలు అభి, మానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సురభి రవీందర్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చెన్నమనేని స్రవంతి మాట్లాడుతూ అశేషంగా తరలివచ్చిన అభిమానులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# దూలపల్లి పాక్స్‌కు ఐఎస్ఓ, హెచ్‌వైఎం సర్టిఫికేషన్

## అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్




దుండిగల్ మేజర్ న్యూస్ : 1960లో స్థాపితమైన ఈ బ్యాంక్, గత 5 సంవత్సరాల్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందింది. 2019లో రూ.24.85 కోట్ల డిపాజిట్లు ఉండగా, 2024 నాటికి ఇవి రూ.56.82 కోట్లకు పెరిగాయి. అప్పుల జారీ రూ.21.22 కోట్ల నుంచి రూ.32.26 కోట్లకు, ఆస్తుల విలువ రూ.2.9 కోట్ల నుంచి రూ.9.97 కోట్లకు, లాభాలు రూ.53 లక్షల నుంచి రూ.1.25 కోట్లకు పెరిగాయి. ఈ బ్యాంక్‌కు చెందిన రెండు భవనాలు, ఐదు గోదాముల ద్వారా వార్షికంగా రూ.1.53 కోట్ల అద్దె ఆదాయం లభిస్తోంది. ఈ భవనాలు నాబార్డ్ నుండి రుణంగా పొందిన నిధులతో నిర్మించబడ్డాయి. ప్రస్తుతం బ్యాంక్ నెలకు రూ.1.19 లక్షల ఈఎంఐ చెల్లిస్తోంది. కాగా దూలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) ఐఎస్ఓ, హెచ్ వై ఎం సర్టిఫికేషన్ అందుకున్న సందర్భంగా ఎమ్మెల్యేని బుధవారం వారి క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దూలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) 5 ఏళ్లుగా ప్రజాప్రయోజనాలకే కట్టుబడి, ఉత్తమ పాలనతో నిరంతరంగా సేవలందించడంతో, ఐఎస్ఓ 9001:2015, హెచ్ వై ఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ను అందుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్యాక్స్ నిర్వహణ వ్యవస్థ రైతులకు, ఖాతాదారులకు ప్రయోజనకరంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తోందని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ బ్యాంక్ అభివృద్ధి ఇతర ప్యాక్స్‌కు ప్రేరణగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ అధ్యక్షుడు నరేంద్ర రాజు, వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, డైరెక్టర్లు సిహెచ్ మధుసూదన్, పి. మల్లేష్, జి. కృష్ణ యాదవ్, డి. నరేందర్, బి. మధుసూదన్, ఎం. మదన్ రావు, ఏ. సత్యనారాయణ, సీఈవో శ్రీ కృష్ణ, ఇతర మేనేజ్మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

# దేవాలయాల్లో విగ్రహాల చోరీ కేసుల్లో వీడిన మిస్టరీ

## - ఇద్దరు దొంగలతో పాటు విగ్రహాలు కొనుగోలు చేసే వ్యక్తి అరెస్ట్

## - రూ. 5 లక్షల విలువైన సొత్తు స్వాధీనం



హయత్ నగర్, మేజర్ న్యూస్: దేవాలయాల్లో దేవుళ్ల పంచలోహ విగ్రహాలను చోరీలు చేస్తున్న ఇద్దరితో పాటు వాటిని కొనుగోలు చేసే వ్యక్తిని కూడా బుధవారం రాచకొండ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ముగ్గురి నుంచి రూ. 5 లక్షలకు పైగా విలువ చేసే సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఎల్బీనగర్ క్యాంపు కార్యాలయంలో రాచకొండ సిపి సుధీర్ బాబు, మహేశ్వరం డీసీపీ, క్రైమ్ డీసీపీ అరవింద్ బాబుతో కలిసి వివరాలు వెల్లడించారు. ఏపీ కర్నూలు ప్రాంతానికి చెందిన కరాచ శివానంద హైదరాబాద్ వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీలో అద్దెకు ఉంటున్నాడు. తాగుడుకు బానిసై శివానంద ఖాళీగా తిరుగుతున్నాడు. వనస్థలిపురం లేబర్ అడ్డా వద్ద శివానందకు, షేక్ హామ్ షరీఫ్ పరిచయం అయ్యాడు. ఇద్దరు డబ్బులు సంపాదించాలని దీని కోసం చోరీలు చేద్దామని డిసైడ్ అయ్యారు. ఈ ఇద్దరు కలిసి ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు ఇబ్రహీంపట్నం, అబ్దుల్లాపూర్ మెట్ పోలీసు స్టేషన్ పరిధిలో పలు దేవాలయాల్లో చోరీలకు పాల్పడ్డారు. ముందుగా ఆటో లో తిరుగుతు రెక్కీ చేసుకుంటారు. ఆ తర్వాత అర్ధరాత్రి, మధ్యాహ్నం సమయాల్లో ఎవరు లేని సమయాల్లో ఈ ఇద్దరు దేవాలయాల్లో చోరీలకు పాల్పడ్డారు. ఇలా రాముడు, లక్ష్మణుడు, సీతా దేవి, హనుమాన్, పెద్దమ్మ తల్లి, అయ్యప్ప స్వామి, సాయిబాబా దేవుళ్ల 12 పంచలోహ విగ్రహాలను చోరీ చేశారు. అదే విధంగా దేవాలయాల్లోని



6 గుడి గంటలను కూడా దొంగతనం చేశారు. ఈ దొంగతనాల ఫిర్యాదుల పై ఇబ్రహీంపట్నం పోలీసులు, సీసీఎస్ ఎల్బీనగర్ పోలీసులు సంయుక్తంగా విచారణ జరిపి ఆధారాలు సేకరించారు. బుధవారం ఉదయం సమయంలో శివానంద, షేక్ హమ్ షరీఫ్ లు ద్విచక్రవాహనం పై పంచలోహ విగ్రహాలను తీసుకుని వెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. విచారణలో వీరు ఈ పంచలోహ విగ్రహాలను ఉప్పల్ ప్రాంతానికి చెందిన క్రాంతి కుమార్ కు విక్రయించేందుకు వెళ్తున్నట్లు తేలింది. గతంలో చోరీ చేసిన విగ్రహాలను కూడా క్రాంతి కుమార్ రూ. 18,500 కొనుగొలు చేసినట్లు పోలీసులు గుర్తించి ముగ్గురిని అరెస్టు చేశారు. వారి నుంచి 12 పంచలోహ విగ్రహాల తో పాటు 6 గుడి గంటలు, దేవుళ్లకు సంబంధించి కొన్ని భరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ దొంగలను పట్టుకున్న పోలీసు అధికారులు సిబ్బందిని సీపీ సుధీర్ బాబు ప్రశంసించారు. క్రాంతి కుమార్ ఈ పంచలోహ విగ్రహాలను కరిగించి వాటిలో ఉండే మెటీరియల్ ను అధిక ధరకు అమ్మేందుకు ప్లాన్ చేశాడని పోలీసులు తెలుసుకున్నారు.

# విధులతో పాటు భద్రతపై దృష్టి సారించండి

## - సిబ్బందికి విద్యుత్ శాఖ సీఈ సాయిబాబ సూచన



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. డ్యూటిలో భాగంగా సమయానికి సమస్యను పరిష్కరించడం ఎంత ముఖ్యమో తమ భద్రతపై దృష్టి పెట్టడం కూడా అంతే ముఖ్యమని విద్యుత్ శాఖ మెట్రో జోన్ సీఈ సాయిబాబా ఆ శాఖ సిబ్బందికి సూచించారు. విద్యుత్ భద్రతా వారోత్సవాలలో భాగంగా జూన్ 26 నుండి జూలై 2వ తేది వరకు పలు కార్యక్రమాలు నిర్వహించుకొని మోతీనగర్‌లోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో బుదవారం జరిగిన ముగింపు వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఈ సాయిబాబ మాట్లాడుతూ నిత్యం మనం చేస్తున్న డ్యూటికి తోడుగా ప్రతీ వర్షా కాలంలో మనపై వత్తిడి ఎక్కువగా ఉంటుంది. ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం ముఖ్యమే అలాగని భద్రతపై నిర్లక్ష్యం వహించకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తు ఆ దిశగా ముందుకు వెల్తామని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్‌సీ కరుణాకర్ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన అనంతరం ఇబ్బందులు పడకుండ కంప్లేంట్ అటెండ్ చేస్తున్న సమయంలో ముందుగా విద్యుత్ తీగలలో కరెంట్ సప్లై అవుతుందా చెక్ చేసుకోవాలన్నారు. భద్రత చర్యలు తీసుకొని డ్యూటీ చేస్తే తమ కుటుంబాలతో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడ్డ వారవుతారని సూచించారు. అనంతరం సిబ్బందికి హెల్మెట్, ఎర్తింగ్ రాడ్, టార్చ్ లైట్, సేఫ్టి బెల్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బంజరాహిల్స్ సర్కిల్ ఎస్‌సీ కరుణాకర్, డిఈ భీమా నాయక్, ఏడిఈ వంశీ కృష్ణ , సీబీడీ విభాగం ఏడీఈ చరణ్ సింగ్, పలు సెక్షన్ల ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరితగతిన అభివృద్ధి పనులు

# పూర్తి చేయాలి

## కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా అవసరాలకు అనుగుణంగా చేపట్టే పలు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని ఇంద్రన్న కాలనీ, రాజీవ్ గృహకల్పలో జరుగుతున్న రోడ్లు, డ్రైనేజీల మరమ్మతు పనులను అలాగే కాలనీలలో ఉన్న సమస్యలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి స్వయంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నానని అన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి వారితో చర్చించి తగు పరిష్కారాలకు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, రామచంద్రనాయక్, వెంకట్ రెడ్డి, గాలి నాయుడు, మల్లేష్, గట్టయ్య, శివ నాగరాజు యాదవ్, శ్రీను (ప్లంబర్), శీను, రవి, శ్రీరామ్ రెడ్డి, కురమయ్య, పితాని శ్రీనివాసరావు, మహిపాల్, అంజి, కనకరాజు, రామస్వామి, మోహన్ రెడ్డి,నవ్య, సరిత రెడ్డి, సత్యవతి, ధనలక్ష్మి, విజయలక్ష్మి, సరిత, రాధా, విజయ, లక్ష్మి, మాధవి, ఇంద్ర, ఐమది, జార్జి, చారి, సునీల్, భాష, వెంకట్రావు, ఎల్లయ్య, స్వామి, రాందాసు, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక విద్యా విధానం వైష్ణవి ఒలంపియాడ్ స్కూల్ లక్ష్యం

▶▶ రాష్ట్రంలో ఏఐ టెక్నాలజీ నిఅందిస్తున్న మొదటి స్కూల్ ▶▶ ఐఐటి ,జేఈఈ, నీట్, ఫౌండేషన్, సువిశాలమైన తరగతి గదులు

▶▶ సైన్స్, కంప్యూటర్ ల్యాబ్లు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన

41



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): సికింద్రాబాద్ వారసిగూడ లోని పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న ఉద్దేశంతో వైష్ణవి ఒలంపియాడ్ స్కూల్ 2012 సంవత్సరంలో సికింద్రాబాద్ లోని వారసి గూడ తమ పాఠశాలను స్థాపించా మని పాఠశాల డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ , ప్రిన్సిపల్ సరితా రెడ్డి సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ... నేటితరం విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిం చాలన్న ఉద్దేశంతో తమ పాఠశాలను 13 ఏండ్లుగా నిర్వహిసు న్నామని తెలిపారు. విద్యార్థులకి అర్థమయ్యే రీతిలో విద్యనందించి వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్నట్టు తెలిపారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో తమ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించామని నాడు గ్రేడ్లలోనైనా నేడు మార్కులలోనైనా తమ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని హర్షం వ్యక్తం చేశారు. తమ పాఠశాలలో పేద, మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులకనుగుణంగా ఫీజులుంటాయని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులసే విలువలతో కూడిన విద్యను అందిస్తు అదేవిధంగా క్రీడలు సంస్కృతిక కార్యక్రమాలలో శిక్షణ ఇస్తున్నామన్నారు. మా వైష్ణవి ఒలంపియాడ్ లో చదివిన విద్యార్థులు ఉన్నతమైన రంగాల్లో స్థిరపడ్డారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

# గ్లెనీగల్స్ అవేర్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ మెడికల్, హెమటో-ఆంకాలజిస్ట్‌గా డాక్టర్ ఎస్. బిందు రెడ్డి




హైదరాబాద్, మేజర్ న్యూస్ : గ్లెనీగల్స్ అవేర్ హాస్పిటల్స్,ఎల్ బి నగర్, కొత్త కన్సల్టెంట్ మెడికల్ హెమటో-ఆంకాలజిస్ట్‌గా డాక్టర్ ఎస్. బిందు రెడ్డిని స్వాగతిస్తున్నందుకు గర్వంగా ఉంది. దశాబ్దానికి పైగా సమగ్ర ఆంకాలజీ అనుభవంతో, డాక్టర్ బిందు అపారమైన క్లినికల్ నైపుణ్యం, విద్యా పరమైన కఠినత్వం రోగి-కేంద్రీకృత విధానాన్ని ఆసుపత్రి యొక్క గౌరవనీయమైన ఆంకాలజీ విభాగానికి తీసుకువస్తున్నారు.అనుభవజ్ఞురాలైన ఆంకాలజిస్ట్, డాక్టర్ బిందు రెడ్డి మహారాజా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నుండి ఎంబిబిఎస్ పట్టా పొందారు. మణిపాల్ లోని కస్తూర్బా మెడికల్ కాలేజీ నుండి రేడియేషన్ ఆంకాలజీలోఎండీ పూర్తి చేశారు. తరువాత హైదరాబాద్ లోని నిమ్స్ నుండి మెడికల్ ఆంకాలజీలో డిఎం పూర్తి చేశారు. ఆమె (ఎంఆర్‌సిపి ఎస్సీఈ)సర్టిఫికేట్ కూడా పొందింది, 2024 లో యూరోపియన్ సొసైటీ ఫర్ మెడికల్ ఆంకాలజీ (ఇఎస్ఎంఓ)ద్వారా సర్టిఫికేట్ పొందింది. ఆమె ప్రత్యేక విభాగాలలో రొమ్ము స్త్రీ జననేంద్రియ క్యాన్సర్లు, జీర్ణశయాంతర క్యాన్సర్లు, ఊపిరితిత్తుల క్యాన్సర్లు, లుకేమియాలు, లింఫోమాలు, మల్టిపుల్ మైలోమా బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ ఉన్నాయి. ఆమె నిమ్స్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేసింది ఎపిథీలియల్ అండాశయ క్యాన్సర్ ఎక్స్‌ట్రాగోనాడల్ జెర్మ్ సెల్ ట్యూమర్ ఫలితాలపై అధ్యయనాలతో సహా ముఖ్యమైన క్లినికల్ పరిశోధనలకు నాయకత్వం వహించింది. డాక్టర్ బిందు ఐకాన్, ఎఫ్ఎచ్ఎన్ ఓ వంటి జాతీయ అంతర్జాతీయ ఆంకాలజీ ఫోరమ్ లలో అనేక అవార్డు గెలుచుకున్న పత్రాలను సమర్పించారు.గల్ఫ్ జర్నల్ ఆఫ్ ఆంకాలజీతో సహా పీర్-రివ్యూడ్ జర్నల్స్‌లో ప్రచురించబడిన రచయిత్రి. డాక్టర్ బిందు రెడ్డి మాట్లాడుతూ, “మెడికల్ ఇన్నోవేషన్‌లో ఆంకాలజీ ముందంజలో ఉంది. ఇది క్లినికల్ ట్రయల్స్‌కు నాయకత్వం వహించినా, నవల పరమాణు లక్ష్యాలను గుర్తించినా,మేము చికిత్స చేసే ప్రతి రోగి ఒకసారి చికిత్స చేయలేనిదిగా భావించిన క్యాన్సర్ల ఫలితాలను పునర్నిర్వచించడానికి ఒక అడుగు దగ్గరగా తీసుకువస్తుంది అన్నారు.”డాక్టర్ బిందు చేరిక మా బహుళ-క్రమశిక్షణా సంరక్షణ విధానాన్ని మెరుగుపరుస్తుంది. సమగ్ర ఆంకాలజీ సేవలకు మా నిబద్ధతను బలోపేతం చేసే విద్యా నైపుణ్యం కరుణామయ రోగి సంరక్షణను కలిపిస్తుందని డాక్టర్ కరుణాకర్ వ్యాఖ్యానించారు. క్లినికల్ ఎక్సలెన్స్, రోగి సంరక్షణ విద్యా నాయకత్వంలో నిరూపితమైన ట్రాక్ రికార్డ్‌తో, డాక్టర్ బిందు సహకారాన్ని పెంపొందించడానికి, రోగులకు వైద్య బృందాలకు స్పష్టత, కరుణను అందించడానికి ప్రసిద్ధి చెందారు. ఆమె ఉనికి ప్రోటోకాల్-ఆధారిత క్యాన్సర్ సంరక్షణకు ఆసుపత్రి యొక్క నిబద్ధతను బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. గ్లెనీగల్స్ అవేర్ హాస్పిటల్స్‌లో, రోగి ఫలితాలు సంతృప్తిని మెరుగుపరచడానికి అధునాతన వైద్య ప్రతిభ మౌలిక సదుపాయాలను అందించడానికి మేము అంకితభావంతో ఉన్నాము. డాక్టర్ బిందు చేరిక ఆ లక్ష్యం వైపు ఒక ముఖ్యమైన ముందడుగు.

# తెలంగాణ భవన్‌లో హైదరాబాద్ లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహాకాళీ దేవస్థానం కార్యక్రమంలో గవర్నర్ దత్తాత్రేయ



హైదరాబాద్, మేజర్ న్యూస్: హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ బుధవారం న్యూ ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో హైదరాబాద్ లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహాకాళీ దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ వార్షిక బోనాలు పండుగ సమాప్తి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పండుగ నిర్వహణకు అద్భుతంగా కృషి చేసిన వ్యక్తులను శాలువాలు మరియు ప్రశంసా పత్రాలతో ఈ సందర్భంగా గవర్నర్ దత్తాత్రేయ సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు హైదరాబాద్ లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహాకాళీ దేవాలయా కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేసారు. బోనాల పండుగ దేశ రాజధాని ఢిల్లీలో కొనసాగుతూ ఉంటే, ఢిల్లీ మరియు ఉత్తర భారతదేశంలో నివసిస్తున్న తెలంగాణ ప్రజలు తమ సాంస్కృతిక మూలాలతో అనుసంధానంగా ఉండేలా చేస్తుందని దత్తాత్రేయ గారు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. న్యూ ఢిల్లీలో వార్షిక బోనాల పండుగ జరుపుకోవడం ద్వారా తెలంగాణ యొక్క గొప్ప సంస్కృతి మరియు సంప్రదాయాలు ప్రదర్శితమవుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. తన ప్రసంగంలో, బోనాలు మరియు బతుకమ్మ వంటి పండుగలు తెలంగాణ యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తాయని వారు కొనియాడారు. హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే ఈ పండుగలో కాళీ దేవిని ఆరాధిస్తారని, హిందూ క్యాలెండర్ ప్రకారం ఆషాఢ మాసంలో బోనాలు నిర్వహించబడుతుందని, పండుగ యొక్క మొదటి మరియు చివరి రోజున దేవి ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని, బోనాల పండుగ తెలంగాణ యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా ఉందని, రాజధానిలో నివసిస్తున్న తెలుగు ప్రజలు అనుసంధానంగా ఉండటానికి ఇది ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. బోనాల పండుగలో పాల్గొనే భక్తులు సాంప్రదాయకంగా కాళీ దేవికి అన్నం, పాలు, బెల్లం సమర్పించి ప్రజలకు మంచి ఆరోగ్యం, శ్రేయస్సు కలిగినవాహామని ప్రార్థిస్తారని, పండుగ సందర్భంగా ఘటాల ఊరేగింపు జరుగుతుందని, ఇందులో సాంప్రదాయ దుస్తుల్లో మహిళలు తమ తలపై మట్టి కుండలతో లేదా ఇత్తడి పాత్రలలో బోనం సమర్పణగా మోస్తూ, సాంప్రదాయ నృత్యాలు, సంగీతం మరియు డప్పు వాయిద్యాలతో దేవత ఆశీస్సులు కోరతారు. ఈ పండుగ మొదట్లో ఘోరమైన అంటువ్యాధుల నుండి ప్రజలను కాపాడేందుకు కాళీ దేవికి ప్రార్థనలు చేయడంతో ప్రారంభమైందని శ్రీ దత్తాత్రేయ గారు తెలిపారు. వారు మహాకాళీ అమ్మవారికి ఈ సందర్భంగా ‘బంగారు బోనం’ సమర్పించారు. తెలంగాణ రాష్ట్రం యొక్క ప్రత్యేక సాంస్కృతిక గుర్తింపును జాతీయ రాజధానిలో సంరక్షించి, ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రశంసించారు.గవర్నర్ దత్తాత్రేయ కి ‘డప్పు’ వాయిద్యాలతో (సాంప్రదాయ వాయిద్యం) మరియు తెలంగాణ జానపద కళల ప్రదర్శనలతో ఘనమైన సాంప్రదాయ స్వాగతం లభించింది. ఈ వేడుకలో బంగారు బోనం సమర్పణ, పోతురాజు స్వాగతం మరియు సాంప్రదాయ పూజలు నిర్వహించబడ్డాయి. సాయంత్రం అంబేద్కర్ ఆడిటోరియంలో అద్భుతమైన సాంస్కృతిక సమాప్తి కార్యక్రమం జరిగింది. 150 మందికి పైగా కళాకారులు తెలంగాణ కళారూపాలు, సంగీతం మరియు నృత్యాలను ప్రదర్శించారు. సాంప్రదాయ దుస్తుల్లో మహిళలు బోనం కుండలను మోస్తూ, ఈ కార్యక్రమాన్ని ఆధ్యాత్మికంగా మరియు దృశ్యపరంగా ఆకర్షణీయంగా మార్చారు.



# ప్రశాంత వాతావరణంలో ఎల్లమ్మ కల్యాణం

-మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



అమీర్ పేట,మేజర్ న్యూస్:ప్రశాంత వాతావరణం బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం జరిగిందని మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానాన్ని ఆయన బుధవారం సందర్శించారు.క్యూలైన్ లో ఉన్న భక్తులతో ముచ్చటించారు.కల్యాణం జరిగిన తీరు,నిర్వహణలో ఎదురైన ఇబ్బందులను గురించి అధికారులు,భక్తులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ అమ్మవారి కళ్యాణం ఏర్పాట్లలో భాగస్వాములైన దేవాదాయ శాఖ,పోలీసు, జిహెచ్ఎంసీ,ఎలెక్ట్రికల్,ట్రాఫిక్,హెల్త్,వాటర్ వర్క్స్ తదితర శాఖల అధికారులు,ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు,వాలంటీర్ లు,వివిధ రాజకీయ పార్టీల నాయకులకు అభినందనలు తెలిపారు.నిర్వహణలో చిన్నపాటి లోపాలు ఎదురుకావడంపై తనకు ఫిర్యాదులు అందాయని పేర్కొన్నారు.ఈ ఏడాది భక్తుల సంఖ్య కూడా తగ్గిందని తెలిపారు.ఎమ్మెల్యేతో పాటు అమీర్ పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,దేవస్థానం ఛైర్మన్ సాయిబాబా గౌడ్,ఈఓ మహేందర్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు,నాయకులు కరుణాకర్ రెడ్డి, గోపిలాల్ చౌహాన్,పీయూష్ గుప్తా,కూతురు నర్సింహ,బలరాం,గుడిగే శ్రీనివాస్ యాదవ్, వనం శ్రీనివాస్,శ్రీనివాస్ గౌడ్,బాబా గౌడ్ తదితరులున్నారు.

# చిరస్మరణీయుడు ఎస్ పి బాలసుబ్రమణ్యం




రవీంద్ర భారతి , మేజర్ న్యూస్ 2 : ప్రఖ్యాత గాయకులు, పద్మవిభూషణ్ ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం చిరస్మరణీయుడని న్యూజర్సీ యుటిలిటీస్ కమిషనర్ చివుకుల ఉపేంద్ర, మనటీవీ అధినేత శ్రీధర్ చిల్లర అన్నారు. ఎస్ పి బాలసుబ్రమణ్యం 79వ జయంతి వేడుకల సందర్భంగా ఎస్ పిబి మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి అమెరికా లోని న్యూ జెర్సీ నగరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపేంద్ర, శ్రీధర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమెరికాలో స్థిరపడిన తెలుగువారు సంస్థను ప్రారంభించి బాల సుబ్రహ్మణ్యం జయంతి వేడుకలను జరుపుకోవడం అభినందనీయమన్నారు. సభకు ముందు 35 మంది వర్ధమాన గాయకులు, 8 మంది ప్రవర్ధమాన గాయకులు బాలు సహా గాయనీ, గాయకులతో ఆలపించిన సినీ సంగీత విభావరి శ్రోతలను అలరించాయి. సంస్థ వ్యవస్థాపక వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వరి బుర్ర తొలి పలుకులతో స్వాగతం పలికారు. అకాడమీ వ్యవస్థాపకధ్యక్షుడు శ్రీనివాస్ గూడూరు సంస్థ లక్ష్యాలను వివరించారు. కార్యక్రమంలో అకాడమీ ఛైర్మన్ డాక్టర్ హరి ఎప్పనాపల్లి , సంస్థ సలహాదారులు దాము గేదెల, డాక్టర్ రవి అయ్యగారి , బోర్డ్ సభ్యురాలు సుజాత వెంపరాల, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కుమార్ రాణి, ప్రమోద్ మునిపట్ల, రమా ప్రభ, కుమార్ బుధరాజు, రాజీ బుర్ర, చైతన్య మద్దూరి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.



ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు బండారి నీలం రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం గ్రీన్ పీస్ ఎన్విరాన్మెంట్ అండ్ వాటర్ హార్వెస్టింగ్ ఫౌండేషన్ ఫౌండర్ బైరి శ్రీనివాస్ గౌడ్ సైనిక్పురి లోని ఆయన నివాసంలో కలసి పూల మొక్కను అం దజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.కాప్రా మేజర్ న్యూస్

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన మాజీ కార్పొరేటర్ సతీష్‌కుమార్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః డివిజన్ ప్రజలకు అన్ని విధాల అండగా ఉంటూ, అభివృద్దికి కృషి చేస్తున్నానని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మునిగాల సతీష్‌కుమార్ అన్నారు. డివిజన్‌లోని శ్రీరాంనగర్ కాలనీకి చెందిన బి అన్నపూర్ణ, వెల్పుల స్వాతి, వెల్పుల టైటస్‌లకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన డివిజన్‌కు చెందిన బి అన్నపూర్ణ, వెల్పుల స్వాతి, వెల్పుల టైటస్ అనే వ్యక్తులు అనారోగ్యముతో బాధపడుతున్న విషాయాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేయించానన్నారు. బి అన్నపూర్ణకు రూ. 19,500, వెల్పుల స్వాతికి రూ. 33000, వెల్పుల టైటస్‌కు రూ. 30000లు మంజూరైన చెక్కులను ఆయన కార్యాలయంలో బాధితులకు అందజేసినట్లు తెలిపారు. ఎల్లప్పుడు డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్నానని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకరావాలని కోరారు.

# ఆనందోత్సాహాల నడుమ రథోత్సవం

- హాజరైన గవర్నర్ సతీమణి
- తరలివచ్చిన భక్తజన సందోహం
- ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు
- అమ్మవారి ఆశీర్వాదంతోనే విజయవంతం : కోట నీలిమ





అమీర్ పేట,మేజర్ న్యూస్:బల్కంపేట ఎల్లమ్మ జమదగ్ని ముని కల్యాణోత్సవంలో చివరి ఘట్టమైన రథోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది.బల్కంపేట పుర వీధుల్లో జయజయధ్వానాల నడుమ అమ్మవారి శోభాయాత్ర సాగింది.తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సతీమణి సుధాదేవ్ వర్మ,కలెక్టర్ హరిచందనతో కలిసి సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ రథానికి పూజలు నిర్వహించారు.కొబ్బరికాయలు కొట్టిన అనంతరం అమ్మవారి రథాన్ని లాగి రథోత్సవాన్ని ప్రారంభించారు.ఈ ఉత్సవానికి స్థానికులే కాకుండా జిల్లా,రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల నుంచి భక్తులు హాజరయ్యారు.భక్తజన సందోహం నడుమ శోభాయమానంగా అమ్మవారి ఊరేగింపు సాగింది.అడుగడుగునా భక్తులు అమ్మవారికి మంగళ నీరాజనాలు పలికి మొక్కులను సమర్పించుకున్నారు.తమపై కరుణాకటాక్షాలను కురిపించాలని వేడుకున్నారు.రథోత్సవంలో భాగంగా డప్పుచప్పుళ్లు,కళాకారుల ఆటపాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.సంప్రదాయం ఉట్టిపడేలా ప్రదర్శనలు దారి అంతటా ముందుకు సాగాయి.ఈ సందర్భంగా సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ అమ్మవారి ఆశీర్వాదంతోనే కల్యాణోత్సవాలు విజయవంతంగా జరిగాయన్నారు.అమ్మవారి ఆశీర్వాదం లేకుండా ఇదంతా సాధ్యం కాదన్నారు.భక్తులు ఎలాంటి అసౌకర్యానికి, ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాట్లను చేసిన జీహెచ్ఎంసీ, విద్యుత్,దేవాదాయ శాఖ,పోలీస్,ట్రాఫిక్ పోలీస్,ఆర్అండ్‌బీ, వాటర్ వర్క్స్,సమాచార శాఖ,అగ్నిమాపక శాఖ అధికారులను అభినందించారు.అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు,భక్తులకు సేవలు చేసిన వలంటీర్లను మెచ్చుకున్నారు.ఆలయ కమిటీ సభ్యులు,ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# గీతం స్నాతకోత్సవ ముఖ్య అతిథిగా కిరణ్ కార్నిక్

## సభాధ్యక్షత వహించనున్న గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్



హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి: నాస్కామ్ పూర్వ అధ్యక్షుడు, భారతదేశ ఐటీ, అంతరిక్ష రంగాలలో ప్రముఖుడు కిరణ్ కార్నిక్ ఈనెల 19న జరగనున్న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 16వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. హైదరాబాదు ప్రాంగణంలో నిర్వహించే ఈ వేడుకకు గీతం అధ్యక్షుడు, విశాఖపట్నం పార్లమెంటు (లోక్ సభ) సభ్యుడు ఎం.శ్రీభరత్ సభాధ్యక్షత వహించనున్నట్టు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. గీతం కులపతి డాక్టర్ వీరేందర్ సింగ్ చౌహాన్, ఉప కులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా, అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ కూడా ఈ వేడుకలో పాల్గొంటారని తెలియజేశారు.ముఖ్య అతిథి గురించి: భారతదేశం యొక్క అవుట్ సోర్సింగ్,ఐటీ పరిశ్రమలను రూపొందించడంలో సహాయపడిన దార్శనికుడిగా శ్రీ కిరణ్ కార్నిక్ గుర్తింపు పొందడంతో పాటు, నాస్కామ్ అధ్యక్షుడిగా పనిచేసిన ఆయన, ప్రస్తుతం దాని ధర్మకర్త (ట్రస్టీ)లలో ఒకరు సేవలందిస్తున్నట్టు పేర్కొన్నారు. ముఖ్యంగా, సత్యం కంప్యూటర్ సర్వీసెస్ బోర్డు పునర్నిర్మాణ దశలో ఆయనను భారత ప్రభుత్వం ఛైర్మన్ గా నియమించినట్టు తెలిపారు. నాస్కామ్ లో చేరడానికి ముందు, కిరణ్ కార్నిక్ డిస్కవరీ నెట్ వర్క్స్ ఇండియా (1995-2001) మేనేజింగ్ డైరెక్టర్ గా పనిచేశారని, అక్కడ ఆయన దక్షిణాసియాలో డిస్కవరీ ఛానల్, యానిమల్ ప్లానెట్ ను ప్రారంభించినట్టు వివరించారు. కార్నిక్ రెండు దశాబ్దాలకు పైగా ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)లో పనిచేసి, శాటిలైట్ ఇన్ స్ట్రక్షనల్ టెలివిజన్ ఎక్స్ పెరిమెంట్, ఖేడా కమ్యూనికేషన్స్ ప్రాజెక్ట్ వంటి మైలురాయి ప్రాజెక్టులలో కీలక పాత్ర పోషించారని తెలియజేశారు. అవి రెండూ అంతర్జాతీయంగా ప్రశంసలు పొందాయన్నారు. కన్సార్టియం ఫర్ ఎడ్యుకేషనల్ కమ్యూనికేషన్ లో నాయకత్వ పాత్రలను కార్నిక్ పోషించడంతో పాటు ఐక్యరాజ్య సమితి, యునెస్కో, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ బ్యాంకుతో సహా పలు అంతర్జాతీయ సంస్థలకు సేవలందించినట్టు ఆ ప్రకటనలో వివరించారు. బాంబే విశ్వవిద్యాలయం నుంచి భౌతిక శాస్త్రంలో పట్టభద్రుడైన ఆయన ఐఐఎం అహ్మదాబాద్ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమా పొందినట్టు తెలిపారు. ఇన్ని విశిష్టతలు గల ప్రముఖుడిని తమ గ్రాడ్యుయేషన్ విద్యార్థులను ప్రేరేపించడానికి స్వాగతించడం గీతం అదృష్టంగా భావిస్తోందన్నారు.

## ఐఎంసి 2025లో ప్రముఖ స్టార్టప్ డెవలపర్ కార్యక్రమాల ఆవిష్కరణ




హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆసియా అతిపెద్ద డిజిటల్ సాంకేతిక వేదికగా నిలిచిన ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2025 దిశగా వేగంగా ముందుకుసాగుతూ, బెంగళూరులో రోడ్‌షోను నిర్వహించింది. టెలికమ్యూనికేషన్స్ విభాగం సెల్యులర్ ఆపరేటర్ల అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహిస్తున్న , ఈ ఏడాది బెంగళూరును ప్రారంభ వేదికగా ఎంచుకుంది. దీనిద్వారా నగరంలోని అభివృద్ధి చెందిన స్టార్టప్ వ్యవస్థను డీప్‌టెక్ రంగంలో నాయకత్వాన్ని హైలైట్ చేస్తోంది. ఐ ఎం సి 2025 రోడ్‌షో వేదికపై, గౌరవనీయ కమ్యూనికేషన్స్ గ్రామీణాభివృద్ధి శాఖా రాయబారి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మాసాని, టెలికం శాఖ కార్యదర్శి డాక్టర్ నీరజ్ మ????ల్, సి ఓ ఏ ఐ చైర్మన్ అభిజీత్ కిశోర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి "డిజిటల్ మార్పు అద్భుతంగా జరిగింది. దేశంలో 1.2 బిలియన్ మొబైల్ సబ్‌స్క్రైబర్లు, 1 బిలియన్ బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులు ఉన్నారు. భారత్‌నెట్ ద్వారా 2.2 లక్షల గ్రామాలు కనెక్ట్ అయ్యాయి. ఇప్పుడు మరో 40,000 గ్రామ పంచాయతీలను 1.5 కోట్ల గ్రామీణ గృహాలను హై-స్పీడ్ ఇంటర్నెట్‌తో కనెక్ట్ చేయడానికి %వి%18 బిలియన్ మేరకు మేము పెట్టుబడి పెడుతున్నాం. ఇది మనం ప్రపంచవ్యాప్తంగా సృష్టిస్తున్న గొప్పతనం అని అన్నారు. డాక్టర్ నీరజ్ మిత్తల్ గారు, టెలికం శాఖ కార్యదర్శి, డి సి సి చైర్మన్ మాట్లాడుతూ ఇండియా మొబైల్ కాంగ్రెస్ ఒక సాధారణ ఈవెంట్ కాదు. ఇది ఆర్థిక వృద్ధి, డిజిటల్ కనెక్టివిటీ, ఈ-కామర్స్ జాతీయ భద్రతలో టెలికం పాత్రను ప్రతిబింబిస్తుంది. అభిజీత్ కిశోర్ సి ఓ ఏ ఐ చైర్మన్ మాట్లాడుతూ,"ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో మేము నమ్మేది, టెక్నాలజీ దాని నిజమైన ప్రభావాన్ని చూపేది అప్పుడే, అది పరిశ్రమలు, సమాజాలు దేశాల మధ్య రూపాంతరానికి దారి తీస్తే. ఇది మా 2025 థీమ్ అయిన ప్రయోగాత్మక అభివృద్ధికి ' తదుపరి అధ్యాయాన్ని ముందుకు నడిపించడంలో ముందున్నదని నాకు పూర్తి నమ్మకం ఉంది.

## సత్ఫలితాలు ఇస్తున్న జోనల్ సైబర్ సెల్‌ల కార్యకలాపాలు

### - కేవలం 3 రోజుల్లోనే 79,చ67,982 రిఫండ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్ చేత మే నెల ల 29వ తేదిన నగర పోలీస్ కమిషనరేట్‌లో లాంచనంగా ప్రారంభించిన ఏడు నూతన జోనల్ సైబర్ సెల్‌లను ప్రారంభించడంతో,కేవలం 33 రోజుల్లోనే ఈ సెల్‌లద్వారా ఏకంగా 429 కేసుల్లో సైబర్ క్రైమ్ బాధితులకు 79,67,982 లక్షల రీఫండ్‌ను అందజేశారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో 6,698 పిటిషన్లు నమోదు రిస్‌పోన్స్‌కాగా, వాటిలో 468 ఎఫ్.ఐ.ఆర్. నమోదు అయినట్లు నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు. జడ్‌సిసి ఏడు కేసులను డిటెక్ట్ చేయడం జరిగిందని, వీటిలో నాలుగు కేసులో ఆరుగురు నిందితులను వెస్ట్ జోన్ సైబర్ సెల్ పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది. అదేవిధగా సౌత్ ఈస్ట్ సైబర్ సెల్ పోలీసులు రెండు కేసులను,ఈస్ట్ జోన్ సైబర్ సెల్‌వారు ఒక కేసును డిటెక్ట్ చేయడం జరిగిందన్నారు. సైబర్ సెల్ పోలీసులు ప్రధానంగా ఓ.ఎల్‌ఎక్స్ ఫ్రాడ్ కేసులు,సోషల్ మీడియా కేసులు,లోన్ ఫ్రాడ్ కేసులు,జాబ్ ఫ్రాడ్ కేసు,ఆన్‌లైన్ జాబ్ ఫ్రాడ్ కేసు,ఆన్‌లైన్ జాబ్ ఫ్రాడ్ కేసు,సోషల్ మీడియావంటి కేసులు పలు పోలీస్ స్టేషన్లలో నమోదు అయినట్లు,వీటిని సైబర్ సెల్ పోలీసులు ఎంతో లోతుగా ధర్యాప్తు చేసి, ఈకేసుల్లో ప్రధాన నిందితులను అరెస్ట్ చేసి,బాధితుల డబ్బులను నిందితులనుంచి రీఫండ్‌ను అందజేసేందుకు ఈ జోనల్ సైబర్ సెల్ పోలీసులు ఎంతో పకడ్బందిగా తమవంతు విధులు నిర్వహించి, బాధితులకు తగిన న్యాయం చేస్తుందని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు. సైబర్ నేరగాళ్ళపట్ల నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వారి ప్రకటనలకు ఏమాత్రం ఆకర్షితులు కావద్దని,ఏదైనా అనుమానం ఉంటే, నేరుగా తమ సెల్ పోలీసులను ఆశ్రయించి, సోషల్ మీడియాలో వస్తున్న సంస్థలకు సంబంధించిన లావాదేవీలకు సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకుని,తగిన నిర్ణయం తీసుకోవాలని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ నగరవాసులను కోరారు.

# రాష్ట్ర వ్యాప్తంగా సెట్విన్ సేవలను విస్తరిస్తాం : మంత్రి వాకిటి శ్రీహరి



చార్మినార్, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సిట్వీన్ సేవలను రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర యువజన సర్వీసులు, క్రీడలు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నాడు. బుధవారం సిట్విన్ చైర్మన్ ఎస్.గిరిధర్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కె.వణుగోపాల రావు తో కలిసి రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మోడిగల్లి శిక్షణ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ కేంద్రంలో నిర్వహింపబడుతున్న కోర్సుల వివరాలు, నిరుద్యోగ యువతకు అందిస్తున్న శిక్షణ, శిక్షణ అనంతరం వారికి జాబ్ మేళ ద్వారా ఉద్యోగ అవకాశాలను అందిస్తున్న తీరును మంత్రి అడిగి తెలుసుకున్నారు. త్వరలో మరి కొన్ని కేంద్రాలలో సెట్విన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వివరించారు. సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కోర్సుల్లో మార్పులు తీసుకువస్తూ సిట్విన్ సంస్థ ఇతర సంస్థలకు తీసిపోని విధంగా ముందడుగు వేస్తూ యువతకు ఎక్కువ ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభించాలనే సంకల్పంతో అతి తక్కువ ఫీజుతో దేశవిదేశాల్లో వివరీతంగా డిమాండ్ ఉన్న రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండీషనింగ్ ఎలక్ట్రిషియన్ డీబిల్ మెకానికి ఆటో ఎలక్ట్రిషియన్ మొబైల్ సర్వీసింగ్ సీసీ కెమెరా వంటి కోర్సుల్లో నాణ్యమైన శిక్షణ అందిస్తూ నిరుద్యోగ యువతీ యువకులు విజయతీరాలవైపు వెళ్లేందుకు బాటలు వెస్తున్నట్లు తెలిపారు. మోతిగల్లి శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన అనంతరం పురాని హవేలీ లోని సిట్విన్ ప్రధాన కార్యాలయంలో సంస్థ చేపడుతున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో సిట్విన్ అకౌంట్స్ ఆఫీసర్ సురేష్ బాబు, సూపరింటెండెంట్ రాధా కృష్ణ, ట్రైనింగ్ ఇంచార్జి ఎం. నవీన్ కుమార్, మోతిగల్లి శిక్షణ కేంద్రం ఇంచార్జి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# డా.చిట్టావూరి శివరామకృష్ణ శర్మ రచించిన పుస్తకాల ఆవిష్కరణ

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 2 : ప్రముఖ రచయిత డా.చిట్టావూరి శివరామకృష్ణ శర్మ రచించిన ఋగ్వేదానికి రాహుల్ గ్రహణం, మన దేశం గొప్ప నిజమైన చరిత్ర గురించి తెలియదు అనే పుస్తకాల ఆవిష్కరణ సభ కిన్నెర సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారుడు డాక్టర్ కేవీ రమణ చారి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..
శివరామకృష్ణ శర్మ అనేక పరిశోధనలు చేసి పుస్తకాలను రచించారని పేర్కొన్నారు. నిజమైన చరిత్ర తెలుసుకోవడానికి పుస్తకాలు దోహదపడతాయన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని పుస్తకాలు రచించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పూర్వ అదనపు డైరెక్టర్ జనరల్, దూరదర్శన్ (ఢిల్లీ)డా. రేవూరి అనంత పద్మనాభరావు




ఇతిహాస సంకలన సమితి కార్యదర్శి మల్లం వీరేందర్, విశ్రాంత అధ్యాపకులు సవరం వేంకటేశ్వరరావు, ప్రముఖ కవి కుమారస్వామి శాస్త్రి, సంస్థ కార్యదర్శి మద్దాలి రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## న్యూఢిల్లిలోని తెలంగాణా భవన్‌లో బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న హర్యానా గవర్నర్ దత్తాత్రేయ



సోమాజిగూడ/మేజర్ న్యూస్:హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ బుధవారం నాడు న్యూ ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 2 జులై, 2025 తేదీన హైదరాబాద్ లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహాకాళీ దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ వార్షిక బోనాలు పండుగ సమాప్తి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పండుగ నిర్వహణకు అద్భుతంగా కృషి చేసిన వ్యక్తులను శాలువాలు మరియు ప్రశంసా పత్రాలతో ఈ సందర్భంగా గవర్నర్ దత్తాత్రేయ సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు హైదరాబాద్ లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహాకాళీ దేవాలయా కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేసారు.
బోనాల పండుగ దేశ రాజధాని ఢిల్లీలో కొనసాగుతూ ఉంటే, ఢిల్లీ మరియు ఉత్తర భారతదేశంలో నివసిస్తున్న తెలంగాణ ప్రజలు తమ సాంస్కృతిక మూలాలతో అనుసంధానంగా ఉండేలా చేస్తుందని దత్తాత్రేయ ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. న్యూ ఢిల్లీలో వార్షిక బోనాల పండుగ జరుపుకోవడం ద్వారా తెలంగాణ యొక్క గొప్ప సంస్కృతి మరియు సంప్రదాయాలు ప్రదర్శితమవుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. తన ప్రసంగంలో, బోనాలు మరియు బతుకమ్మ వంటి పండుగలు తెలంగాణ యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తాయని వారు కొనియాడారు.
హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే ఈ పండుగలో కాళీ దేవిని ఆరాధిస్తారని, హిందూ క్యాలెండర్ ప్రకారం ఆషాఢ మాసంలో బోనాలు నిర్వహించబడుతుందని, పండుగ యొక్క మొదటి మరియు చివరి రోజున దేవి ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని, బోనాల పండుగ తెలంగాణ యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా ఉందని, రాజధానిలో నివసిస్తున్న తెలుగు ప్రజలు అనుసంధానంగా ఉండటానికి ఇది ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.
బోనాల పండుగలో పాల్గొనే భక్తులు సాంప్రదాయకంగా కాళీ దేవికి అన్నం, పాలు మరియు బెల్లం సమర్పించి ప్రజలకు మంచి ఆరోగ్యం మరియు శ్రేయస్సు కలిగినవాహమని ప్రార్థిస్తారని, పండుగ సందర్భంగా ఘటాల ఊరేగింపు జరుగుతుందని, ఇందులో సాంప్రదాయ దుస్తుల్లో మహిళలు తమ తలపై మట్టి కుండలతో లేదా ఇత్తడి పాత్రలలో బోనం సమర్పణగా మోస్తూ, సాంప్రదాయ నృత్యాలు, సంగీతం మరియు డప్పు వాయిద్యాలతో దేవత ఆశీస్సులు కోరతారు. ఈ పండుగ మొదట్లో ఘోరమైన అంటువ్యాధుల నుండి ప్రజలను కాపాడేందుకు కాళీ దేవికి ప్రార్థనలు చేయడంతో ప్రారంభమైందని దత్తాత్రేయ తెలిపారు. వారు మహాకాళీ అమ్మవారికి ఈ సందర్భంగా 'బంగారు బోనం' సమర్పించారు.
తెలంగాణ రాష్ట్రం యొక్క ప్రత్యేక సాంస్కృతిక గుర్తింపును జాతీయ రాజధానిలో సంరక్షించి, ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రశంసించారు. గవర్నర్ కి 'డప్పు' వాయిద్యాలతో (సాంప్రదాయ వాయిద్యం) మరియు తెలంగాణ జానపద కళల ప్రదర్శనలతో ఘనమైన సాంప్రదాయ స్వాగతం లభించింది. ఈ వేడుకలో బంగారు బోనం సమర్పణ, పోతురాజు స్వాగతం మరియు సాంప్రదాయ పూజలు నిర్వహించబడ్డాయి.
సాయంత్రం అంబేద్కర్ ఆడిటోరియంలో అద్భుతమైన సాంస్కృతిక సమాప్తి కార్యక్రమం జరిగింది. 150 మందికి పైగా కళాకారులు తెలంగాణ కళారూపాలు, సంగీతం మరియు నృత్యాలను ప్రదర్శించారు. సాంప్రదాయ దుస్తుల్లో మహిళలు బోనం కుండలను మోస్తూ, ఈ కార్యక్రమాన్ని ఆధ్యాత్మికంగా మరియు దృశ్యపరంగా ఆకర్షణీయంగా మార్చారు.

# రహదారి లేక తీవ్ర ఇబ్బందులు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 02):జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి 16వ వార్డు తారా నగర్ లో రహదారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తారానగర్ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతర్గత డ్రైనేజీ , మట్టి రోడ్డు కూడా లేదన్నారు. రహదారి లో నడవడం తీవ్ర ఇబ్బంది పడుతున్నామన్నారు. కాలనీ మధ్య మురుగు నీరు నిలవడంతో ఇంట్లోకి పాములు వస్తున్నాయన్నారు, దోమలు విపరీతంగా వృద్ధి చెంది అవి కుట్టడంతో కాలనీ వాసులు తీవ్ర విష జ్వరాల బారిన పడుతున్నామన్నారు. విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో అందకారంగా తయారైందన్నారు. డ్రైనేజీ అభివృద్ధి చేయాలని కోరగా ఔట్ లెట్ లేకపోవడంతో సమస్య అలాగనే ఉందన్నారు. కనీసం రోడ్డు అభివృద్ధి చేయాలన్నా , విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ సంబంధిత అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదన్నారు.



# నిబంధనలకు విరుద్ధంగా సైరన్

-ఫార్చూనర్‌పై కేసు నమోదు -పలువురికి డ్రంక్ అండ్ డ్రై కేసుల శిక్ష అమలు

-ఫలక్ నుమా ట్రాఫిక్ సీఐ ఎన్.కరుణ కుమార్



చార్మినార్, మేజర్ న్యూస్: ఫలక్ నూమా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలను ఉల్లంఘించి వీఐపీ సైరన్ కలిగిన దేవి బాగ్ లోని ఏపీ 02 సీసీ ఫార్చూనర్ వాహనంపై కేసు నమోదు చేయడంతోపాటు వాటిపై పెండింగ్ లో ఉన్న చలాన్లను వసూలు చేసినట్లు ఫలక్ నూమా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ ఎన్.కరుణ కుమార్ వెల్లడించారు. బుధవారంనాడు వాహనతనిఖీల్లో భాగంగా ఈ ఫార్చూనర్ వాహనాన్ని గుర్తించి వీఐపీ సైరన్ కలిగిన ఫార్చూనర్ పై కేసు నమోదు చేసి వాటిపై పెండింగ్ లోనున్న రూ.51, 255/- చలాన్లు కట్టించుకొన్నట్లు ఆయన తెలిపారు. అదే సందర్భంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో %×౩% ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ జస్టిస్ శ్రీవాణి ఆరుగురిని దోషులుగా గుర్తించి ట్రాఫిక్ జంక్షన్లలో సేవా చేయాలని శిక్ష విధించారని, ఈ కేసులో దోషులుగా ఉన్న 1.శంకర్ 2. శివ కృష్ణ 3. హరినారాయణ 4. అంకిత్ కుమార్ 5. అశోక్ మరియు 6. నరసింహ చేత ఫలక్‌నుమా బహదూర్‌పురా ఎక్స్ రోడ్‌లో భద్రతా చర్యల కోసం డ్రంకెన్ డ్రైవ్‌తో వాహనాలను నడపవద్దని ప్రజలకు ప్లకార్డులు చూపిస్తూ అవగాహన కార్యక్రమాలు చేయించామని ట్రాఫిక్ సీఐ ఎన్. కరుణ కుమార్ తెలిపారు.

## మాంట్‌ఫోర్ట్ స్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ వేడుక



చార్మినార్, మేజర్ న్యూస్:హైదరాబాద్ పాతబస్తీ జహనూమా లోని మాంట్‌ఫోర్ట్ స్కూల్ అత్యంత పవిత్రమైన ఉత్సవ సందర్భం ఇన్వెస్టిచర్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా చత్రినాక డివిజన్ ఏసీపీ చంద్రశేఖర్, కాలపత్తర్ ఎస్ హెచ్ ఓ మొహమ్మద్ ఖలీల్ పాషా హాజరయ్యారు. వీరితోపాటు రెవరెండ్ బ్రదర్ యేసు ప్రభాహరన్ డైరెక్టర్ బాయ్స్ టౌన్ ఇన్స్టిట్యూషన్స్, రెవరెండ్ బ్రదర్ ఎడ్వర్డ్ రాజ్ ప్రిన్సిపాల్ మోంట్‌ఫోర్ట్ స్కూల్, రెవరెండ్ బ్రదర్ షోరెడ్డి ప్రిన్సిపాల్ సెయింట్ మార్ట్స్ బాయ్స్ టౌన్ హై స్కూల్, రెవరెండ్ బ్రదర్ డేవిడ్ కుజుర్, వైస్ ప్రిన్సిపాల్ మోంట్‌ఫోర్ట్ స్కూల్, రెవరెండ్ బ్రదర్ ఆరోగ్యమ్ పసల వైస్ ప్రిన్సిపాల్ సెయింట్ మార్ట్స్ బాయ్స్ టౌన్ హై స్కూల్, ఫాదర్ టోనీ పారిష్ ప్రీస్ట్, బాయ్స్ టౌన్, రెవరెండ్ బ్రదర్ కురియన్, రెవరెండ్ సిస్టర్ కేథరీన్, రెవరెండ్ బ్రదర్. అరుణ్ ఐటీఐ బాయ్స్ టౌన్ ప్రిన్సిపాల్ మరియు కోఆర్డినేటర్ శ్రీమతి ఫరీసా మొహమ్మది. ఆరోగ్యం మరియు వెల్నెస్ కార్యదర్శి బనావత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా కన్వీనర్ సిల్వేరి సాంబశివకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆశీస్సులు

బాలపూర్ మేజర్ న్యూస్(జులై 02): మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ సిల్వేరి సాంబశివ జన్మదినోత్సవం సందర్భంగా, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆశీస్సులు పొందారు. సాంబశివ అందరికీ కావలసిన వారని ఆయనను శాలువాతో సత్కరించి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు సూ రెడ్డి కృష్ణారెడ్డి, అర్కల కామేష్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాళ్లబండి కుమార్ గౌడ్, కాల్వ గణేష్ ముదిరాజ్, ఠాకూర్ సంజయ్ సింగ్ తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సుజాతను సన్మానించిన ఎంఈఓ విజయ్ కుమార్

గండిపేట్, మేజర్ న్యూస్ (జులై 02)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ఎస్ ఎస్ సి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించినందుకు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సుజాత ను మండల విద్యాధికారి విజయకుమార్ సన్మానించారు.

# సమాజ సేవ చేస్తూ ప్రజల మన్ననలు పొందాలి

## ఎమ్మెల్యే కే.పి.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : భగవంతుని ఆశీర్వాదంతో, ప్రజల మద్దతుతో సమాజ సేవ చేస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఎమ్మెల్యే కే.పి.వివేకానంద ఆశీర్వాడించారు. బుధవారం రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత శ్రీ ఎత్తారు మరయ్య పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో స్థానిక నాయకులు, సంఘ ప్రతినిధులు, అభిమానుల సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరయ్యకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ సేవా ప్రయాణం భగవంతుని ఆశీర్వాదంతో, ప్రజల మద్దతుతో మరింత విస్తరించి, సమాజంలో మరింత గుర్తింపు పొందాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సుధిమెట్ల సోమేష్ యాదవ్, 129 డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, 126 డివిజన్ సీనియర్ నాయకులు వేణు యాదవ్, వార్డు సభ్యులు సిద్ధికి, నిజాంపేట సీనియర్ నాయకులు సాంబశివా రెడ్డి, స్వామి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సంఘ ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పననే మా సంకల్పం

## – కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలన్నదే మా సంకల్పం అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్పేయి శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శ్రీరాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పెద్ద పీట వేస్తు ఆ దిశగా కృషి చేయడం జరుగుతుంది. పేద మధ్యతరగతి పిల్లలకు వారి తల్లి తండ్రులకు చదువు పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండ ఉండాలని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మిడియం ప్రవేశపెట్టిన నాటి నుండి పెరుగుతున్న అడ్మీషన్లకు అనుగూణంగా టీచింగ్ గదులను పెంచడంతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలన్న తలంపుతో మంచి చదువుతో పాటు అనుభవం ఉన్న టీచర్లను ప్రభుత్వ పాఠశాలల్లో నియమించడం జరిగింది. చెడు స్నేహితులను, చెడు అలువాటులను దరిచేరనీయకుండ మంచి భవిష్యత్తుకు ఒక్కటే మార్గం చదువు టీచర్లు చూపిన మార్గంలో ముందుకు వెల్తు ఉన్నత పదవులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. అధికారులు పలు సమస్యలను తన దృష్టికి తీసుకవచ్చిన వెంటనే కిషన్ రెడ్డి స్పందించి ప్రాబ్లం ఉన్న చోట వెంటనే టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలని సంబంధిత శాఖ అధికారలను ఆదేశించడంతో పాటు సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం పరిసరాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాల సిబ్బందికి టాయిలెట్స్ క్లీనింగ్ మిషన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి పార్టీ సెంట్రల్ జిల్లా అధ్యక్ష్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి, విద్యుత్ శాఖ డీఈఓ రోహిణి, డిప్యూటీ ఈఓ సామ్యూల్ రాజ్, అధికారులు శ్రావణ్ కుమార్, మధు సూదన్ రెడ్డి, కాంతయ్య, వీర కుమారి, రహ్మతునిస్సా, పార్టీ నేతలు కుంబాల గంగరాజు, ప్రేంకుమార్, రాందారి బాబు, కొలను సత్యనారాయణ, నగేష్ , లక్ష్మణ్, విజయ్, సునిత, ప్రసన్న, సుప్రియా గౌడ్, షర్మిలా జాదవ్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రుతుపవనాల సంసిద్ధతపై సమావేశాన్ని నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ బుధవారం రుతుపవనా ల దృష్ట్యా జోన్ వ్యాప్తంగా చేపడుతున్న రుతుపవనాల సంసిద్ధత, భద్రతా చర్యలపై సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్ర వాల్, ప్రధాన విభాగాధిపతులు పాల్గొన్నారు. విజయవాడ, గుంతకల్, గుంటూరు, సికింద్రాబాద్, హైదరాబాద్ మరియు నాందేడ్ డివిజన్‌లలోని ఆరు డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్లు డివిజనల్ ఇంజనీర్లు (%ూణ=వీ%లు) కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ సమీక్షా సమా వేశంలో వంతెనలు, సొరంగాలు వంటి గుర్తించబడిన కీలక విభాగాలలో చేపట్టిన భద్రతా చర్యలపై ప్రధానంగా దృష్టి సారించారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు అత్యవసర పరికరాల లభ్యత, ఇసుక, రాళ్లు, పైపులు వంటి అవసరమైన వస్తువుల నిల్వలను ఆయన సమీక్షించారు. ప్రమాదానికి గురయ్యే ప్రాంతాలు, వంతెనలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని, 24/7 పర్యవేక్షణ ఉండేలా చూసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఏవైనా మరమ్మతు పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. నీటి వరదకు గురయ్యే అవకాశం ఉన్న రోడ్ అండర్ బ్రిడ్జిల వద్ద ముందస్తు చర్యలలో భాగంగా చేపట్టిన భద్రతా చర్యలను జనరల్ మేనేజర్ సమీక్షించారు. లిఫ్టింగ్ బారియర్, డ్రైనేజీ పనులు, హెచ్చరిక బోర్డు ఏర్పాటు, నీటి పంపింగ్ ఏర్పాట్లు, 24%ఇ%7 వాచ్‌మెన్ నిఘా వంటి జాగ్రత్తలను ఆయన పరిశీలించారు. సురక్షితమైన పని విధానాన్ని ఖచ్చితంగా పాటించాలని, రైలు కార్యకలాపాలకు సంబంధించిన రికార్డు లను సక్రమంగా సరైన విధానంలో నిర్వహించాలని మరియు అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలను చేపట్టాలని ఆయన అధికారులు మరియు సిబ్బందికి సూచించారు.సూపర్ వైజర్ లు క్షేత్ర స్థాయిలో జరిగే కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షించాలని మరియు ఏదైనా సమస్య ఉత్పన్నమైనచో తక్షణమే పరిష్కరించాలని జనరల్ మేనేజర్ పేర్కొన్నారు. సమూహ సమావేశాలు మరియు వ్యక్తిగత కౌన్సెలింగ్ సెషన్‌ల ద్వారా భద్రతకు సంబందించిన సిబ్బందిని క్రమం తప్పకుండా అప్రమత్తం చేయాలని కూడా ఆయన అధికారులకు సూచించారు.




# నిరుపేదలకు ఎల్లవేళలా అండగా ఉంటాం

## – షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 02): ఆపద సమయాల్లో నిరుపేదలకు ఎల్లవేళలా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. కేశంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన గుండు కేశవులు కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే 2 లక్షల 50 వేల ఎల్ఓసీ చెక్కును అందజేశారు. గ్రామానికి చెందిన కేశవులు గత కొంతకాలంగా షుగర్ వ్యాధితో భాధపడుతున్నాడు. ఇటీవల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతినడంతో ఆర్థిక పరిస్థితి బాగాలేక మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లూరి జగదీశ్వర్ సహాయంతో ఎమ్మెల్యే సహాయం కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయనిధి నుంచి 2 లక్షల 50 వేలు ఎల్ఓసీ మంజూరు చేయించి చెక్కును కుటుంబసభ్యులకు అందజేశారు. చెక్కు అందుకున్న లబ్దిదారు కుటుంబసభ్యులు, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్‌లు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 02): ఐటి శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీధర్ బాబును మినిస్టర్ క్వార్టర్స్ లో మర్యాద పూర్వకంగా కలిసిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టిపిసిసి కార్యదర్శి యేలి మేటి అమరేందర్ రెడ్డి.

# మంత్రి వివేక్ వెంకటస్వామిని సన్మానించిన నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్



గండిపేట్, మేజర్ న్యూస్ (జులై 02)కార్మిక మరియు మైనింగ్ శాఖా మంత్రి వివేక వెంకట స్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించిన నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్. ఈ కార్యక్రమంలో భోగాల శ్రీనివాస్ , గుడిసెల నవీన్, తలారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీం, జై సంవిధాన్ విజయవంతం చేయాలి

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూలై 2) ః ఈనెల 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ బొంతు రాంమోహ్మన్, నారాయణపేట్ ఎమ్మెల్యే పర్ణికరెడ్డి, చేవెళ్ల కాలె యాదయ్యలు అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపాలిటీ కన్వెన్షన్ హాల్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... దేశంలో రాజాయంగం అమలుల్లోకి వచ్చి 75ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రజల్లో రాజ్యాంగంపై అవగాహన కల్పించేందుకు జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టినట్లుతెలిపారు. గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రజలకు తెల్పల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక పథకాలు చేపట్టిందన్నారు. జూలై4న జరిగే సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే హాజరవుతున్నారని తెలిపారు. పార్లమెంట్ పరిధి నుంచి కార్యకర్తలను, నాయకులను, అంబేద్కర్, గాంధీ అభిమానులను పెద్ద ఎత్తున్న తరలించాలని సూచించారు.